


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:199 బుధవారం 10-9-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# ఫేక్ ప్రచారం..




**(న్యూ ఢిల్లీ నుంచి)**
ఇండియా ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మధ్య విభేదాలు తలెత్తాయంటూ పాకిస్థాన్ ఆధారిత సోషల్ మీడియా ఖాతాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం తిప్పికొట్టింది. ఇది పూర్తిగా అవాస్తవమని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పాకిస్థాన్ పన్నుతున్న కుట్రలో భాగమేనని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది. పాకిస్థాన్‌తో వివాదం పెట్టుకోవడానికి భారత సైన్యం సిద్ధంగా లేదని, సైనిక సామగ్రిని ఆధునికీకరించకుండా ప్రభుత్వం ఒత్తిడి తేవడంపై సైన్యాధికారులు అసంతృప్తితో ఉన్నారంటూ కొన్ని 'ఎక్స్' ఖాతాల నుంచి ఒకే తరహా సందేశాలు విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. ఈ పోస్టులన్నీ పాకిస్థాన్ నుంచే కార్యకలాపాలు సాగిస్తున్నాయని గుర్తించిన పీఐబీ ఫ్యాక్ట్ చెక్ యూనిట్ వెంటనే రంగంలోకి దిగింది. భారత ప్రభుత్వం, సైన్యం మధ్య ఐక్యతను దెబ్బతీసే ఉద్దేశంతోనే ఈ కల్పిత ప్రచారానికి తెరలేపారని తేల్చిచెప్పింది. గతంలో 'ఆపరేషన్ సిందూర్' సమయంలో కూడా పాకిస్థాన్ ఇలాంటి అసత్య ప్రచారాలకే పాల్పడిందని, ఇప్పుడు కూడా అదే పంథాను కొనసాగిస్తోందని పీఐబీ గుర్తు చేసింది. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న ఇలాంటి నిరాధారమైన సమాచారాన్ని నమ్మవద్దని, ఏదైనా వార్తను నిర్ధారించుకోవడానికి అధికారిక మాధ్యమాలను ఆశ్రయించాలని ప్రజలకు సూచించింది. దేశ భద్రతకు సంబంధించిన విషయాల్లో ప్రజల్లో గందరగోళం సృష్టించే ఇలాంటి ప్రయత్నాల పట్ల పౌరులందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

# వరదల నష్టంపై ప్రధాని మోదీ ఏరియల్ సర్వే

**(సిమ్లా నుంచి)**
హిమాచల్ ప్రదేశ్ లో వరదలు, కొండచరియలు విరిగిపడి భారీ ఆస్తి, ప్రాణనష్టం జరగడంతో పరిస్థితిని సమీక్షించేందుకు ప్రదాని మోదీ మంగళవారం నాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు. పరిస్థితిని అంచనా వేసేందుకు మండి, కుల్లు జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. దీనికి ముందు రాష్ట్రానికి వచ్చిన ప్రధానికి గగల్ విమానాశ్రయం వద్ద గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా, సిఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు, ఉప ముఖ్యమంత్రి ముఖేష్ అగ్నిహొత్రి సాదర స్వాగతం పలికారు. విపక్ష నేత జైరామ్ ఠాకూర్, రాష్ట్ర బీజేపీ చీఫ్ రాజీవ్



దింపాల్, పలువురు బీజేపీ ఎమ్మెల్యేలు కూడా హాజరయ్యారు

# తిప్పిరి తిరుపతికి మావోయిస్టు పార్టీ పగ్గాలు




**(లక్ష్యంన్యూస్):**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)లో పరిణామం చోటుచేసుకుంది. పార్టీ కేంద్ర కమిటీ క్రొత్త కార్యదర్శిగా తెలంగాణకు చెందిన సీనియర్ నేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ నియమితులయ్యారు. ఇటీవల ఆ పదవిలో ఉన్న నంబాల కేశవరావు (బసవరాజు) మరణించడంతో, ఆయన స్థానాన్ని దేవ్‌జీతో భర్తీ చేశారు. ఈ నియామకంతో మావోయిస్టు పార్టీ అత్యున్నత నాయకత్వ పగ్గాలు మరోసారి తెలుగు వ్యక్తి చేతికి వచ్చాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాసి అయిన తిప్పిరి తిరుపతి, 1983లో మావోయిస్టు ఉద్యమం పట్ల ఆకర్షితులై పార్టీలో చేరారు. సాధారణ దళ సభ్యుడిగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి, అంచెలంచెలుగా ఎదుగుతూ కేంద్ర కమిటీ సభ్యుడి స్థాయికి చేరుకున్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ మిలీషియా ఇన్‌ఛార్జ్‌గా కూడా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. భద్రతా బలగాల దృష్టిలో తిప్పిరి తిరుపతి అత్యంత కీలకమైన మావోయిస్టు నేత. ఆయన తలపై పోలీసులు రూ. 1 కోటి రివార్డును ప్రకటించారు. 2010లో ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లను పొట్టనబెట్టుకున్న భీకర దాడికి దేవ్‌జీ సూత్రధారిగా వ్యవహరించారని ఆరోపణలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆ ఘటనలో ఆయన పాత్ర ఉందని భద్రతా వర్గాలు బలంగా విశ్వసిస్తున్నాయి. దేవ్‌జీ నాయకత్వంలో మావోయిస్టుల కార్యకలాపాలు మళ్లీ పుంజుకోవచ్చని, దాడుల తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై ఈ మార్పు ప్రభావం చూపవచ్చని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో, భద్రతా బలగాలు ఆయన కదలికలపై నిశితంగా దృష్టి సారించాయి

## లక్ష్యం చమత్ "కారం"



అణుబాంబులు కాదు.. అన్నం కావాలి బాబయ్యా.

# మా నాన్నను అన్యాయంగా అరెస్ట్ చేశారు



ఫైల్ ఫోటో

**అమరావతి(లక్ష్యంన్యూస్):** తన తండ్రి, మాజీ సిఎం చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ భావోద్వేగభరితమైన పోస్ట్ చేశారు. "రెండేళ్ల క్రితం.. ఇదే రోజున... మా నాన్న చంద్రబాబు గారిని అన్యాయంగా అరెస్ట్ చేశారు అంటూ ఆంధ్రప్రదేశ్ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఈ ఘటన మా కుటుంబంలోనే కాదు, ప్రజాస్వామ్యంలోనే ఒక చీకటి అధ్యాయంగా నిలిచిపోయింది. ఆ బాధ ఇప్పటికీ మిగిలే ఉంది... అయినప్పటికీ మా సంకల్పం మరింత బలపడింది. ఆయన ధైర్యం, హుందాతనం, ఆంధ్రప్రదేశ్ ప్రజలపై అచంచలమైన నమ్మకం... న్యాయం, సత్యం కోసం మా పోరాటానికి స్ఫూర్తినిస్తోంది" అంటూ లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు



ఫైల్ ఫోటో

# 4 కార్పొరేషన్లకు 51 మంది డైరెక్టర్లు




**అమరావతి (లక్ష్యంన్యూస్):**
ఏపీ లో కూటమి నేతల పదవుల పందేరం కొనసాగుతోంది. ఇటీవల 11 కార్పొరేషన్లకు సంబంధించి 120 మంది డైరెక్టర్లను, వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమించిన ప్రభుత్వం, తాజాగా మరో 4కార్పొరేషన్లకు 51 మంది డైరెక్టర్లను నియమించింది. ఆంధ్రప్రదేశ్ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్‌కు 16 మంది, వెనకబడిన తరగతుల సహకార సంఘానికి ఐదుగురు, కమ్మ కార్పొరేషన్‌కు 15 మంది, రాష్ట్ర నూర్ బాషా దూదేకుల కార్పొరేషన్‌కు 15 మంది డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డైరెక్టర్ల నియామకంలో తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన, భారతీయ జనతా పార్టీ నేతలకు అవకాశం కల్పించింది.

# అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి..



**విశాఖపట్నం, (లక్ష్యంన్యూస్):** వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలకు హాజరవ్వాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు . ప్రజా సమస్యలపై మాట్లాడాలనుకుంటే అసెంబ్లీకి వచ్చి జగన్ మాట్లాడాలని హితవు పలికారు. ప్రజల తరపున నిలబడి మాట్లాడలేని జగన్‌కు ప్రతిపక్ష హొదా ఎందుకని ప్రశ్నించారు. గతంలో టీడీపీకి 23 మంది ఎమ్మెల్యేలు ఉన్న అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై పోరాటం చేశామని గుర్తుచేశారు. జగన్ ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని ఆరోపించారు మంత్రి గుమ్మడి సంధ్యారాణి 18 పరిశ్రమలతో తో ఎంఓయూలు..ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడే అర్హత వైసీపీ నేతలకు లేదని విమర్శించారు. వైసీపీ నేతలు చేసిన ప్రజా వ్యతిరేక పనులతోనే ఎన్నికల్లో ఓడిపోయారని ఆక్షేపించారు. వైసీపీ హయాంలో సర్పంచులను పట్టించుకోలేదని, ఇబ్బందులకు గురిచేశారని మంత్రి సంధ్యారాణి ధ్వజమెత్తారు. మంగళవారం నాడు విశాఖపట్నంలో గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్‌లో మంత్రి సంధ్యారాణి అరకు కాఫీ పంటపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అరకు కాఫీ అభివృద్ధితోపాటు, బెర్రీ బోరర్ తెగులుపైన ఈ సమావేశంలో చర్చించారు. ఈ క్రమంలో అధికారులకు మంత్రి సంధ్యారాణి కీలక సూచనలు చేశారు. అరకు కాఫీ ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి గడిస్తోందని చెప్పుకొచ్చారు. అరకు కాఫీ విస్తృతి కోసం 18 కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు మానస పుత్రికగా అరకు కాఫీ ముందుకు వెళ్తుందని ఉద్ఘాటించారు

# నాలుగు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలు

**అమరావతి, సెప్టెంబర్ 09: (లక్ష్యంన్యూస్):**
ఏపీ లో స్థానిక సంస్థల ఎన్నికలను నాలుగు దశల్లో జరుపుతామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని వెల్లడించారు. మంగళవారం నాడు అమరావతిలో ఎస్ఈసీ నీలం సాహ్ని మాట్లాడుతూ.. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వంతో సంప్రదిస్తామన్నారు. అయితే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్‌లో జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలను వాడారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఇక ఈవీఎంల కొనుగోలు, వినియోగంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారుమరోవైపు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను మూడు నెలల ముందుగానే అంటే.. 2026, జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఐదేళ్ల పదవీ కాలం ముగియడానికి మూడు నెలలు ముందుగా ఎన్నికల నిర్వహణకు చట్టంలో ఉన్న వెసులుబాట్ల మేరకు ఏర్పాట్లు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పంచాయతీరాజ్, పురపాలక శాఖ కమిషనర్లకు



ఇటీవల లేఖలు రాశారు మరోవైపు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను మూడు నెలల ముందుగానే అంటే.. 2026, జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఐదేళ్ల పదవీ కాలం ముగియడానికి మూడు నెలలు ముందుగా ఎన్నికల నిర్వహణకు చట్టంలో ఉన్న వెసులుబాట్ల మేరకు ఏర్పాట్లు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పంచాయతీరాజ్, పురపాలక శాఖ కమిషనర్లకు ఇటీవల లేఖలు రాశారు

# సీఎంకు ఆహ్వానం..

**అమరావతి, సెప్టెంబర్ 09: (లక్ష్యంన్యూస్):**
ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరిగే దసరా మహొత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని దేవస్థానం ఉన్నతాధికారులు, అర్చకులు ఆహ్వానించారు. మంగళవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సిఎం చంద్రబాబుకు వారు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి.. ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దుర్గ గుడి ఈవో శీనా నాయక్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్‌తోపాటు అర్చకులు పాల్గొన్నారుసెప్టెంబర్ 22వ తేదీ నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇవి అక్టోబర్ 2వ తేదీతో ముగియనున్నాయి. ఈ సారి దసరా నవరాత్రులు 11రోజులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మ వారు.. 11 అవతారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అదీకాక ఈ ఏడాది దసర నవరాత్రుల వేళ.. విజయవాడ



వేదికగా విజయవాడ ఉత్సవ్ నిర్వహించాలని ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందిసెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ ఉత్సవ్‌ను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకు సంబంధించిన కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని ఇటీవల పోరంకిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ కేశినేని చిన్ని , ఎమ్మెల్యేలు బోండా ఉమ, గద్దె రామ్మోహన్‌తోపాటు బోడే ప్రసాద్ తదితరులు పాల్గొన్న సంగతి విదితమే

# భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి

**అనంతపురం (లక్ష్యంన్యూస్):**
ఏపీ కూటమి ప్రభుత్వం బుధవారం నాడు అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ హొం శాఖ మంత్రి వంగలపూడి అనిత సభా ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. డ్రోన్ వ్యవస్థ ద్వారా తొలిసారిగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. హొంమంత్రి అనిత మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. 6 వేల మంది పోలీసులతో సూపర్ 6 సూపర్ హిట్ సభకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాజీ సీఎం జగన్ రెడ్డి ప్యాలెస్ నుంచి బయటకు వస్తే పూర్తి వాస్తవాలు తెలుస్తాయని.. అంతేగానీ తప్పుడు ప్రచారాలు చేస్తే మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. 15 నెలల్లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల సరఫరాను పూర్తిగా నియంత్రించామన్నారు. సోషల్ మీడియా నియంత్రణకు త్వరలోనే చట్టం రాబోతోందని మంత్రి పేర్కొన్నారు. ఫేక్ ప్రచారాలు చేసే వారిని ఖచ్చితంగా నియంత్రిస్తామన్నారు. అనంతరం, పార్కింగ్ ప్రదేశాలతోపాటు వీఐపీల భద్రతా ఏర్పాట్ల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అలాగే, సభ కారణంగా ఎక్కడా ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి అనిత కీలక ఆదేశాలు జారీ చేశారు

## టిడ్కోలో రూ.1,25,000 విలువైన
# ఎల్వోసీ చెక్కు అందజేత
### - బాధితురాలి ఇంటికి వెళ్లి చెక్కు అందజేసిన నాయకులు



**మంగళగిరి సెప్టెంబర్ 09 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి పట్టణంలోని పీఎంఏవై ఎన్టీఆర్ నగర్(టిడ్కో) %ూ%1 బ్లాక్ కు చెందిన కొల్లూరు రాజ్యలక్ష్మి కి మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.1,25,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) ముంజురైంది. టీడీపీ నాయకులు బాధితురాలి ఇంటికి వెళ్లి కుటుంబం సభ్యులకు చెక్కు అందజేశారు. ఎల్వోసీ చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్,ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు వాసా పద్మావతి, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్,టీడీపీ నాయకులు , కొల్లి శ్రీనివాసరావు,ఉప్పు మహేష్,కాకి మల్లిఖార్జున రావు,పి. రామకృష్ణ,చెన్నపట్నం సత్య, అవ్వారు సుబ్బారావు, బిట్ర నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## బత్తుల హరిదాసుకు అభినందనలు తెలిపిన నందం, జవ్వాది



**మంగళగిరి సెప్టెంబర్ 09 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి )**
ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన బత్తుల హరిదాసును మంగళవారం మంగళగిరి పట్టణంలోని ఎమ్మెస్ఎస్ భవన్ టిడిపి కార్యాలయంలో, పద్మశాలియ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ నందం అబద్దయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి హరిదాసుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య, జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ, “బత్తుల హరిదాసు అనుభవం, నిబద్ధత, ప్రజాసేవా భావం ఈ నియామకానికి దోహదపడింది. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఆయన కృషి చేస్తారని మాకు విశ్వాసం ఉంది” అని అన్నారు. టిడిపి ప్రభుత్వం ఎల్లప్పుడూ క్రమశిక్షణ, పనితీరు ఉన్న నాయకులను గుర్తించి బాధ్యతలు అప్పగిస్తుందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎర్రగుంట్ల భాగ్య రావు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, క్రోసూరి రాజశేఖర్,కట్టెపోగు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈమని లో రూ.1,50,000 విలువైన ఎల్వోసీ అందజేత



**మంగళగిరి సెప్టెంబర్ 09 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
అనారోగ్యం తో బాధపడుతున్న దుగ్గిరాల మండలం, ఈమని గ్రామానికి చెందిన తులసి బాజి మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.1,50,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) ముంజురైంది. టీడీపీ నాయకులు బాధితురాలి ఇంటికి వెళ్లి కుటుంబం సభ్యులకు చెక్కు అందజేశారు. భాధిత కుటుంబానికి ఎల్వోసి ని అందజేసిన వారిలో కూటమి నాయకులు కాసరనేని కృష్ణ, యడ్ల సాయికృష్ణ, పాలడుగు నాగేశ్వరరావు, కోటిపల్లి నర్సింహారావు తదితరులు ఉన్నారు,ఎల్వోసీ రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కు తులసి బాజి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## ఎర్రబాలెం గ్రామంలో
# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ
### - లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి చెక్కులు అందజేసిన నాయకులు





**మంగళగిరి సెప్టెంబర్ 09 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు మంగళవారం ఎర్రబాలెం గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. చిమట వెంకటేషకు రూ. 3,56,300 /- మక్కే లక్ష్మీకి రూ. 1,38,788 విలువైన చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు నీలం అంకారావు, ఆకుల పానకాలరావు, గడదాసు రంగారావు, సాలి నరేష్, మహమ్మద్ ఫిరోజ్ ఖాన్, కర్నాటి సత్యనారాయణ, తోట సురేష్, పంది శివ నాగ ప్రసాద్, మిరియాల సత్యనారాయణ, గోపయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా...



**చిలకలూరిపేట సెప్టెంబర్ 9(లక్ష్యంన్యూస్):**
పట్టణం లోని భారత రత్న ఇందిర గాంధీ మున్సిపల్ పాఠశాల లో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తనికి చేశారు. విద్యార్థులకు అన్నం వడ్డించి ఆహార పదార్థాలు రుచి చూశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ మాజీ మంత్రి, శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణంలో ఉన్న మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛమైన తాగునీరు, రుచికరమైన, నాణ్యమైన ఆహారం, పరిసరాల పరిశుభ్రత ,పరి శుభ్రమైన వ్యక్తిగత మరుగుదొడ్లు వాటి నిర్వహణను తనిఖీ చేయడం జరిగిందని , విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు కొనసాగాలని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు వాటి అమలుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా.వైస్ చైర్మన్ పిల్లి కోటి,వార్డు కౌన్సిలర్ రాయని హరిత.పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయ తర సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

## జగన్ కు తెలిసింది విషప్రచారం..
# చంద్రబాబుది ఆచరణాత్మక విధానం : ప్రత్తిపాటి







- జగన్ .. వైసీపీనేతలు ఉనికికోసమే లేని సమస్యలు ఉన్నట్టు మాట్లాడుతున్నారు.
- పీపీపీ విధానం లేకుండా ప్రపంచంలో ఎక్కడైనా అభివృద్ధి జరుగుతుందా?
- రాష్ట్రంలో ఎరువు ల కొరత జగన్.. ఆయన అవినీతి మీడియా సృష్టే
- సూపర్ సిక్స్ పథకాలు కంటే సూపర్ హిట్ సభ రెట్టింపు విజయవంతమవుతుంది.
- అనంతపురంలో నేడు జరిగే ప్రభుత్వ బహిరంగసభ ఏర్పాట్లు పరిశీలించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట సెప్టెంబర్9(లక్ష్యంన్యూస్):**
17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చానని చెప్పుకుంటున్న జగన్.. వాటిని సకాలంలో పూర్తిచేసి పేదవిద్యార్థులకు ఎందుకు వైద్యవిద్యను అందుబాటులోకి తీసుకురాలేక పోయారో సమాధానం చెప్పాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం అనేది ప్రపంచవ్యాప్తంగా అన్నిరంగాల్లో ఉందని, ఆ విధానం లేకుండా ఏ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయో జగన్ చెప్పాలన్నారు.
సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ సభా నిర్వహణలో భాగంగా ప్రత్తిపాటి ఉరవకొండ నియోజకవర్గంలో పర్యటించారు. సభను విజయవంతం చేయడంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ప్రత్తిపాటి, అనంతరం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస, మంత్రులు పయ్యావుల కేశవ్, సవిత, సత్యకుమార్, చిప్ విప్ జీ.వి. ఆంజనేయులు, ఎమ్మెల్యే లతో కలిసి అనంతపురం సమీపంలోని ఇంద్రప్రస్థనగర్ లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం తాడిపత్రి శాసనసభ్యులు జే.సి. అస్మిత్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఏలూరి సాంబశివరావు, అరిమల్ల రాధాకృష్ణ, లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు తో కలిసి జనసమీకరణ ఏర్పాట్లు పై చర్చించారు.

**మెడికల్ కాలేజీలపై డబ్బాలు కొట్టుకోవడమే తప్ప జగన్ చేసిందేమీ లేదు..**
జగన్ కేవలం దోపిడీ కోసమే వైద్య కళాశాలలను తీసుకొచ్చినట్టు ఉందన్న ప్రత్తిపాటి.. నిజంగా రాష్ట్ర వైద్యరంగాన్ని బలోపేతం చేయాలనే ఆలోచన ఆయనకుంటే కళాశాలలు నిర్మించేవాడన్నారు. మెడికల్ కాలేజీలపై డబ్బాలు కొట్టుకోవడం తప్ప ఐదేళ్లలో జగన్ చేసిందేమీ లేదన్నారు. జగన్ ది ప్రచార ఆర్భాటమైతే.. చంద్రబాబుది ఆచరణాత్మక విధానమని ప్రత్తిపాటి తెలిపారు. ప్రైవేట్ కళాశాలకు ధీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్ని కూటమిప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. జగన్ కు తెలిసింది విషప్రచారమేనని, వైసీపీ విధానాలతో విసుగెత్తే ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఎంతగా విజయవంతం అయ్యాయో, సూపర్ హిట్ బహిరంగసభ అంతకు రెట్టింపు విజయవంతమవుతుందని ప్రత్తిపాటి చెప్పారు. 15 నెలల్లో ప్రజలకు చేసిన మంచిని చెప్పుకోవడానికే తమ ప్రభుత్వం సూపర్ హిట్ సభ నిర్వహిస్తోందన్నారు. జగన్ లా పరదాల మాటున, నాలుగ్గోడల మధ్యన కూర్చుని ప్రజల్ని ఏమార్చడం మ నాయకుడికి తెలియదని, ప్రజల్లోకి వెళ్లి వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ వారి ఆలోచనలు పంచుకుంటున్న నాయకుడిగా చంద్రబాబు కొత్త చరిత్ర సృష్టిస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగన్ చేసిన విధ్వంసంతో పాటు ఎన్నోకష్టాలు, ఇబ్బందులు, సవాళ్లున్నా కూడా చంద్రబాబు ఇన్ని పథకాలు ఎలా అమలుచేస్తున్నారా అని ప్రజలే ఆశ్చర్యపోతున్నారన్నారు.

**రూ.10 లక్షలకోట్ల పెట్టుబడులు రావడం.. ఆ ఫలాలుప్రజలకు అందడం సామాన్య విషయం కాదు**
పెట్టుబడుల ఆకర్షణలో ప్రపంచమంతా రాష్ట్రంవైపు చూసే పరిస్థితి వచ్చిందని, అందుకు కారణం పారిశ్రామికవేత్తల్లో చంద్రబాబు పట్ల ఉన్న విశ్వసనీయత, నమ్మకమేనని ప్రత్తిపాటి తెలిపారు. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రానుండటం..వాటి ఫలితాలు ప్రజలకు అందడం సామాన్య విషయం కాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు విధ్వంసం .. ప్రజలు ఛీ కొట్టాక విషప్రచారమే లక్ష్యంగా వైసీపీ కుట్ర రాజకీయాలు చేస్తోందన్నారు. తమను ప్రజలు మర్చిపోయారని గ్రహించే వైసీపీనేతలు, జగన్ ఉనికికోసం లేని సమస్యలపై నానాయాగీ చేస్తోందన్నారు. రాష్ట్రంలో సరిపడా యూరియా నిల్వలున్నా, కేంద్రం నుంచి సరఫరా అవతున్నా .. ఎరువల కొరత అంటూ జగన్, ఆయన అవినీతి మీడియా కట్టుకథలు అల్లుతోందని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు.

## ప్రభుత్వ ఆ సుపత్రికి అధునాతన సౌకర్యాలు కలిగిన
# నూతన 108 వాహనాన్ని కేటాయించిన ప్రభుత్వం.

**చిలకలూరిపేట సెప్టెంబర్ 9 (లక్ష్యంన్యూస్)**
నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో జరిగే ప్రమాదాల నుంచి ప్రజలను అత్యవసర సమయంలో కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిలకలూరిపేట కు అధునాతన వసతులతో కూడిన కొత్త 108 అంబులెన్స్ వాహనాన్ని ప్రభుత్వం కేటాయించింది.గత ఏడూ నెలలు నుంచి చిలకలూరిపేట అంబులెన్స్ రోడ్డు ప్రమాదానికి గురై రిపేరులో ఉంది.... అప్పటి నుంచి నేటి కి ఒక అంబులెన్స్ మాత్రమే తిరుగుతూ ఉంది. ఈ అంబులెన్స్ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి. శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్




శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ అంబులెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అంబులెన్స్ అందుబాటులోకి రావడానికి సహకరించిన మాజీ మంత్రి శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావుకు, అలాగే జిల్లా, రాష్ట్ర అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కొత్త అంబులెన్స్లోని అధునాతన పరికరాలు అత్యవసర పరిస్థితుల్లో రోగులకు సకాలంలో చికిత్స అందించడానికి సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ అంబులెన్స్ను సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రధాన జంక్షన్లు, రోడ్లను పచ్చదనంతో అందంగా తీర్చిదిద్దండి.
### - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్





**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 9:**
విశాఖ నగరంలో త్వరలో జరుగనున్న ప్రధాన సమ్మిట్లు, ఐఎఫ్ఆర్ కార్యక్రమాలకు విశాఖ నగరం వేదిక కానున్నందున నగరాన్ని పచ్చదనంతో అందంగా తీర్చిదిద్దాలని జీవీఎంసీ అధికారులను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ 2వ జోన్ 8వ వార్డు పరిధిలోని ఋషికొండ, టిటిడి దేవాలయం వరకు ఉన్న సెంటర్ మీడియన్, రోడ్లను, ఫుట్పాతులను ఏపీజీబీసీ - ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ జోనల్ మేనేజర్ నాగేంద్ర, జీవీఎంసీ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం. దామోదర్ రావు, ఆర్కిటెక్ట్ సత్య తో కలిసి పరిశీలించారు .ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో పలు సమ్మెట్లు, ఐఎఫ్ఆర్ తదితర కార్యక్రమాలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో ప్రధాన జంక్షన్ లను, రోడ్లను, సెంటర్ మీడియన్లను పచ్చదనంతో అందంగా తీర్చిదిద్దే కార్యక్రమాలు చేపట్టాలని డిడిహెచ్ దామోదర్ ను ఆదేశించారు. ఋషికొండ నుండి %ూ%1 గ్రాండ్ వరకు అలాగే టిటిడి దేవస్థానం మొదలైన చోట్ల ఉన్న ప్రధాన రోడ్డులోని సెంటర్ మీడియన్, ఫుట్పాతులు మొదలైనవి కమిషనర్ పరిశీలించి ఐఎఫ్ఆర్, సమ్మిట్లకు దేశ విదేశాల నుండి ప్రతినిధులు నగరానికి వస్తారని అందుకు గ్రీన్ బెల్ట్ లు, సెంటర్ మీడియన్లు, రోడ్లు, ప్రధాన జంక్షన్లు పచ్చదనంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు నగరంలో రెండు రోజులు సంయుక్తంగా ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించి అవసరమగు ప్రణాళికలు సిద్ధం చేసి వారం రోజులలో నివేదికను సమర్పించాలని ఏపీజీబీసీ - ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ జోనల్ మేనేజర్ నాగేంద్ర, జీవీఎంసీ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం. దామోదర్ రావు, ఆర్కిటెక్ట్ సత్య లకు కమిషనర్ ఆదేశించారు. అనంతరం ఋషికొండ జంక్షన్ బీచ్ రోడ్ లో ఉన్న టీ టైం వద్ద ఉన్న వ్యర్థాలను కమిషనర్ గమనించి ఆ వ్యర్థాలను టీ టైం నిర్వాహకులచే తొలగింప చేసి ఇకపై వ్యర్థాలు ఉంటే వ్యాపార లైసెన్స్ రద్దుచేసి, షాపును తొలగిస్తామని కమిషనర్ హెచ్చరించారు. ఫుట్ పాత్లపై వ్యర్థాలను గమనించి సంబంధిత వార్డు శానిటరీ సెక్రటరీని ఆరా తీస్తూ, నిత్యం వార్డులో పర్యటిస్తూ, రోజు ఉదయాన్నే పారిశుధ్య కార్మికుల హాజరు నమోదు తప్పనిసరిగా చేపట్టి పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమెకు కమిషనర్ ఆదేశించారు.ఈ పర్యటనలో ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ ఎన్ .కిషోర్, శానిటరీ ఇన్స్పెక్టర్ రవి, హార్టికల్చర్ ఆఫీసర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన హెూంగార్డు సీంద్రి కోమలకు ఆర్థిక సహాయం అందజేసిన , జిల్లా ఎస్పీ :: శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్.,



**అనకాపల్లి, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 09:** అల్లూరి సీతారామరాజు జిల్లా అన్నవరం పోలీస్ స్టేషన్లో హెూంగార్డు గా విధులు నిర్వహించి ఇటీవల పదవీ విరమణ పొందిన సీంద్రి కోమల కు, అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ఆర్థిక సహాయం అందజేశారు.ఉమ్మడి అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు స్వచ్ఛందంగా ఒక రోజు డ్యూటీ అలవెన్స్ను విరాళంగా అందించగా, ఆ నిధితో కూడిన రూ.4,04,890/- చెక్కును ఎస్పీ తన కార్యాలయంలో సీంద్రి కోమల అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, “సీంద్రి కోమల విధులను నిబద్ధతతో, విశ్వాసపాత్రంగా నిర్వర్తించారని, ఆమె సేవలు ప్రశంసనీయమైనవి” అన్నారు. హెూంగార్డుల సంక్షేమం దృష్ట్యా, విధి నిర్వహణలో మరణించినా లేదా పదవీ విరమణ పొందిన సహెూద్యోగులకు సహాయం అందించడానికి స్వచ్ఛందంగా ముందుకొచ్చిన హెూంగార్డుల స్ఫూర్తి అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి శ్రీ సి.హెచ్.తిలక్ బాబు, జూనియర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

# పర్యాటక రంగానికి మరింత వన్నెతెచ్చేందుకు వియత్నాంతో ఒప్పందం







**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 09:** ఆంధ్రప్రదేశ్ లో పర్యాటక రంగానికి మరింత వన్నెతెచ్చేందుకు వియత్నాంతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు స్పెషల్ సి ఎస్ అజయ్ జైన్ అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో ట్రావెల్స్ ఏజెన్సీ ప్రతినిధుల సహకారంతో వియత్నాం ప్రధానమంత్రి అడ్వైజరీ బాడీ అసోసియేషన్ మెంబర్ మరియు వియత్నాం టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ చైర్మన్, చౌ ట్రీ యంగ్,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. వియత్నాంలో ఉన్న టూరిస్టులు బుద్ధిజంకు సంబంధించి బుద్ధగయ తదితర ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్ లో కూడా అమరావతి కాలచక్రం, ఉమ్మడి విశాఖ జిల్లాలో బొజ్జన్న కొండలు, బావికొండ మరియు తొట్లకొండ తదితర ప్రాంతాలను సందర్శించేందుకు వియత్నాం టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ చైర్మన్, చౌ ట్రీ యంగ్ మరియు స్పెషల్ సి ఎస్ అజయ్ జైన్ ఎం ఓ యు మార్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వియత్నాం టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ చైర్మన్, చౌ ట్రీ యంగ్ ను స్పెషల్ సి ఎస్ అజయ్ జైన్ , జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, శాలువతో సత్కరించారు. లిఈ ఎం ఓ యు కార్యక్రమంలో టూరిజం శాఖ అధికారులు జె. మాధవి, జగదీష్, ట్రావెల్స్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 39వార్డులో క్యాన్సర్ పేషెంట్ కి
## 10,000 రూపాయలు ఆర్ధిక సాయం చేసిన :: వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 9::** దక్షిణ నియోజవర్గం లో తాను పుట్టి పెరిగిన ఇంటిలో నివాసం ఉంటున్న ముస్లిం కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ చేయూతనందించారు. దక్షిణ నియోజకవర్గ 39 వ వార్డు కి చెందిన క్యాన్సర్ పేషంట్ మహమ్మద్ రహమతుల్లా కి మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 10,000 ఆర్థిక సహాయం అందించారు. 39వ వార్డు అధ్యక్షుడు ముజీబుఖాన్ ద్వారా విషయం తెలుసుకుని వాసుపల్లి గణేష్ కుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. తాను అందిస్తున్న నిర్విరామ ఆర్థిక సహాయం లో భాగంగా దక్షిణ నియోజకవర్గంలో పేదలు అనారోగ్య కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాసుపల్లి తన సొంత నిధులతో మెడికల్ ఖర్చులకు ఆర్థిక సహాయం చేస్తున్నారు. క్యాన్సర్ బారిన పడిన మహమ్మద్ రహమతుల్లా కి ధైర్యం చెప్పారు. అనారోగ్యానికి కారణమైన వాటికి దూరంగా ఉండాలన్నారు. మందుల కన్నా మనోధైర్యంతో క్యాన్సర్ను జయించవచ్చునని అన్నారు. మెడికల్ పరంగా ఎటువంటి సహాయం కావాలన్నా తనని నేరుగా సంప్రదించాలని వాసుపల్లి ఆయన కుటుంబ సభ్యులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో 39వ వార్డ్ ప్రెసిడెంట్ ముజుబ్ ఖాన్,జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్,సౌత్ మినర్టీ ప్రెసిడెంట్ బాబ్జి, సత్య, మాధురి, బుజ్జి, నూకరత్నం, సలీం, ప్రసాద్, వెంకటి, శ్రీను, వెంకటి తదితర్లు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన
## పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు :: పంచకర్ల రమేష్ బాబు



**పెందుర్తి, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 09::** పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం శ్రీ మరిడిమాంబ కళ్యాణ మండపంలో లంకెలపాలెం గ్రామానికి చెందిన అక్కిరెడ్డి శ్రీనివాస రావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్యశ్రీ వర్తించలేని ప్రైవేట్ హాస్పిటల్లో మెరుగైన చికిత్స చేయించుకొని గౌరవ శాసనసభ్యులు చొరవతో సీఎం సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్న అనంతరం సహాయనిది ద్వారా మంజూరైన 2,34,285 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ వీరితోపాటు ఈ యొక్క కార్యక్రమంలో పంచకర్ల ప్రసాద్ రావు , ఇందల వెంకటరమణ , పైలా జగన్నాథ రావు , కన్నూరి వెంకటరమణ , వరి పరదేశి నాయుడు , శ్రీనివాస్ కాసుల , వియ్యపు చిన్న , వెన్నెల నరసింహారావు ,బిగిడి రామ గోవింద , సిరపరపు అప్పలనాయుడు ,నీలబాబు ,కెఎన్ఆర్ , పిల్లా శివకృష్ణ , రామచంద్ర రావు,సతివాడ జ్యోతి, పావని , మొదలగు స్థానిక ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు

# నగరాభివృద్ధిపై దృష్టి సారించండి

## - జోన్-4వ సమీక్షలో అధికారులకు నిర్దేశించిన జీవీఎంసీ కమిషనర్





**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 9:::** నగరాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ 4వ జోనల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ 4వ జోన్ జోనల్ కార్యాలయంలో 4వ జోనల్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ అధికారులు విధుల పట్ల అంకిత భావంతో నిర్లక్ష్యం వహించకుండా విధులు నిర్వహించాలని, నగరాభివృద్ధిపై,జీవీఎంసీ ఆర్థిక పరిపుష్టి పై దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. 4వ జోన్ పరిధిలో ఎన్ని అభివృద్ధి పనులు మంజూరయ్యాయని, పనులు ఏ ఏ స్థాయిలో ఉన్నాయని ఇంజనీరింగ్ అధికారులను ఆరా తీశారు. మంజూరైన పనులు నిర్ణీత సమయంలో సంబంధిత కాంట్రాక్టర్ చే ఆరంభించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మంజూరైన పనులు ప్రారంభించని గుత్తేదారులకు నోటీసులు జారీ చేసి వారి ధరావత సొమ్మును జీవీఎంసీ కి జమ చేయాలన్నారు. అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహించకుండా ఇంజనీర్లు పూర్తి బాధ్యత వహించాలని ఆదేశించారు. ప్రజలకు అందించు తాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని అలాగే డ్రైన్లలో నీటి పైపులైన్లు లీకులు లేకుండా నిత్యం పర్యవేక్షణ జరపాలని, నీటి నాణ్యతను నిత్యం పరీక్షించాలన్నారు. విద్యుత్ దీపాల నిర్వహణలో లోపాలు లేకుండా చూడాలని, అండర్ గ్రౌండ్ ఎలక్ట్రికల్ కేబుల్ పనులు, సోలార్, విద్యుత్ స్తంభాల ఏర్పాటు లపై కమిషనర్ సమీక్షించారు.జోన్ పరిధిలో ఎన్ని అనధికార కట్టడాలు గుర్తించారని వాటిపై తీసుకున్న చర్యలపై ఆరా తీస్తూ అనధికార నిర్మాణాలు ఉంటే వాటికి ఆక్యుపెన్సి సర్టిఫికేట్ జారీ చేయరాదని, అలా కాకుండా నిర్లక్ష్యం వహించి ఆక్యుపెన్సి సర్టిఫికేట్ జారీ చేసే అధికారిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. జోన్ పరిధిలోని ఖాళీ స్థలాలపై ఆరా తీస్తూ వాటి పరిరక్షణకు కృషి చేయాలని, రోడ్డు విస్తరణ పనులు ఉంటే వాటిని వెంటనే మొదలుపెట్టేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడును ఆదేశించారు. ప్లాన్ మంజూరుకు సంబంధించిన దరఖాస్తును రెండు రోజుల కంటే ఎక్కువ కాలం తమ లాగిన్ లో ఉంచకుండా పై అధికారులకు పంపించాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఝాన్సీ లక్ష్మీని కమిషనర్ ఆదేశించారు. ఆస్తి పన్ను, నీటి చార్జీలు, అద్దెలు, ఆశీలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆస్తి పన్నులు మొదలైనవి శత శాతం వసూలు చేయాలని రెవిన్యూ అధికారులను కమిషనర్ ఆదేశించారు. పన్నులు వసూలు చాలా మందకొడిగా కొనసాగుతున్నాయని, రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రెవిన్యూ అధికారులు నిత్యం వార్డులలో పర్యటిస్తూ కొత్తగా చేయవలసిన ఆస్తి అసెస్మెంట్ లు, నీటి చార్జీలు వేసేందుకు కార్యచరణ చేపట్టాలని ఆదేశించారు. ఆస్తిపన్ను బకాయిలు చెల్లించని ఆస్తులను దత్త చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు.రాత్రి పారిశుధ్య పనుల నిర్వహణలో లోపాలు లేకుండా చూడాలని కమిషనర్ ప్రజా ఆరోగ్య అధికారులకు ఆదేశించారు. జోనల్ పరిధిలో వ్యర్థాలు అధికంగా ఉండే ప్రదేశాలను గుర్తించి వ్యర్థాలు పడవేయకుండా ప్రజల్లో అవగాహన పెంపొందించి, ఇంటింటికి వచ్చే క్లాప్ వాహనానికి వ్యర్థాలు ప్రజలు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వార్డు సానిటరీ సెక్రటరీ లు నిత్యం ఉదయాన్నే వార్డుల్లో పర్యటిస్తూ పారిశుధ్య కార్మికుల హాజరును పరిశీలించాలన్నారు. ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణను పరిశీలిస్తూ రోజుకు ఒక క్లాప్ వాహనంతో సెక్రెటరీ లు పర్యవేక్షించాలన్నారు. ప్రతి వ్యాపారస్తుని వద్ద డస్ట్ బిన్లు తప్పనిసరిగా ఉండాలని అలా కాకుండా వ్యర్థాలు బహిరంగంగా పడవేసిన వారిపై జరిమానాలను విధించాలన్నారు.పశువులు, వీధి కుక్కలు, పందులు నియంత్రణకు ప్రత్యేక కార్యచరణ చేపట్టి వాటి నియంత్రణకు కృషి చేయాలని, వర్షాలు పడుతున్నందున వర్షపు నీరు నిలవ లేకుండా చూడాలని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాధులు వ్యాపించకుండా దోమల నియంత్రణకు ఫాగింగ్, స్ప్రేయింగ్ నిత్యం చేపట్టాలని ఆదేశిస్తూ ప్రస్తుతం జోనల్ పరిధిలో ఎన్ని ఫాగింగ్ మిషన్లు, ఎంతమంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని కమిషనర్ ఆరా తీశారు. సెంటర్ మీడియన్ లో పచ్చదనం నిర్వహణపై నిత్యం పర్యవేక్షణ ఉండాలని, మొక్కలకు నీరు పోయడంతో పాటు చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటే కార్యక్రమము నిత్యం చేపట్టాలని, మొక్కలకు ట్రిమ్మింగ్ నిర్వహించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. మొక్కల విభాగంలో ఎంతమంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని హార్టికల్చర్ అధికారి వెంకటరమణను ఆరా తీశారు. ఈ సమీక్షలో కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీధర్, మురళీకృష్ణ, నర్సింగరావు, ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ కృష్ణంరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు వెంకటేశ్వరరావు, శ్రీరామ్మూర్తి ,అన్నమ నాయుడు, అసిస్టెంట్ ఇంజనీర్ విల్సన్, వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





# సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయులు పాటుబడాలి
## - ఆధ్యాత్మికవేత్త గౌరీ శంకర్ గురూజీ



నిమ్మరాజు దంపతులను సత్కరిస్తున్న బ్రహ్మశ్రీ డా.గౌరీ శంకర్ గురూజీ

**గుంటూరు, సెప్టెంబర్ 9:** ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన, నైతిక విలువలను పెంచి, తద్వారా సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయులు పాటుబడాల్సిన అవసరం ఎంతైనా వుందని శ్రీ మహా విద్య ఉపాసకులు, బ్రహ్మశ్రీ డాక్టర్ పి.వి.గౌరీ శంకర్ గురూజీ పిలుపిచ్చారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన గురు పూజా మహోత్సవాలను పురస్కరించుకుని గురూజీ గోరంట్ల శివా గ్రీన్ వ్యాలీలో సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు దంపతులను శ్రీవారి శేషవస్త్రంతో సత్కరించి, ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ.. నిమ్మరాజు గడచిన 45 ఏళ్లుగా జర్నలిజం వృత్తిని నమ్ముకుని అటు సమాజ శ్రేయస్సుకు, ఇటు యూనియన్ నేతగా సహచర జర్నలిస్టు మిత్రుల సంక్షేమానికి తనవంతుగా పాటుపడుతున్నారని ప్రశంసించారు. అదే బాటలో అందరూ తమవంతు కృషి చేయాల్సిన అవసరముందన్నారు. నిమ్మరాజు స్పందిస్తూ.. గౌరీ శంకర్ గురూజీ కుటుంబంతో తనకు నాలుగు దశాబ్దాల సాన్నిహిత్యం వుందని సంతోషం వ్యక్తపరిచారు. రెండు దశాబ్దాల పాటు ఆయన ఆంధ్రభూమి దినపత్రికలో కల్చరల్ రిపోర్టర్ గా చక్కగా పనిచేశారని గుర్తుచేస్తూ, విద్యార్థి దశ నుంచే ఆయనలో ఆధ్యాత్మిక చింతన మెండుగా వుండేదని తెలిపారు.

# మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో సిఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు



**మంగళగిరి సెప్టెంబర్ 09 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)** అనారోగ్యంతో బాధపడుతున్న వైద్యఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మంగళవారం పంపిణీ చేశారు.4 వార్డ్ కి చెందిన బొమ్మిరెడ్డి అప్పిరెడ్డి కి 72,480/-రూపాయలు,16 వ వార్డ్ కి చెందిన గుండు వెంకటరమదేవి. (గుండు కనకదుర్గ మృత్యుంజయ కృష్ణ. డేత్ ) 80,132/- రూపాయలు,20 వ వార్డ్ కి చెందిన మానుపాటి వెంకటేశ్వర్లుకు 40,350/- రూపాయలు,22వ వార్డ్ కి చెందిన ఎమ్.సీత కి 25,000/- రూపాయల చెక్కులను ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు చేయించిన మంత్రి నారా లోకేష్ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలోటీడీపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్,మేకా పుల్లారెడ్డి,మండవ గోపాలరావు ,అద్దంకి మురళి, ఇట్టా భాస్కర్, దొంతి రెడ్డి మధుసూదన్ రెడ్డి, గాడి సాంబశివరావు ,పువ్వుల హనుమంతు, బక్కా లావణ్య గాజుల కృష్ణ,తాడి బోయిన భాస్కర్,గోపి , ఎస్ కే శ్రీనివాసరావు,పుల్లెపు భాస్కరరావు, షేక్ బుడే, షేక్ అక్బర్ ,ఎస్ కే సైదా, దొడ్డపాటి వెంకటేశ్వరరావు, షేక్ పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

## నవులూరు లో రూ. 5,00,000 విలువైన
# ఎల్వోసీ చెక్కు అందజేత

## ●బాధితురాలి ఇంటికి వెళ్లి చెక్కు అందజేసిన నాయకులు



**మంగళగిరి సెప్టెంబర్ 09 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి. )** అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి మండలం నవులూరు గ్రామానికి చెందిన కొత్తమాసు మౌనిక కు మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 5,00,00/- విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) ముంజురైంది. టీడీపీ నాయకులు బాధితురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు మంజూరు పత్రాన్ని అందజేశారు. ఎల్వోసీ చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు, గుంటూరు పార్లమెంట్ యస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు, కొత్త శ్రీనివాసరావు తదితరులు భాధిత కుటుంబానికి ఎల్వోసీ అందజేసిన వారిలో ఉన్నారు

# ఢిల్లీ ఎయిర్ పోర్ట్ లో కలుసుకున్న యోగా గురువు రామ్ దేవ్ బాబా, ఎంపీ కేశినేని శివనాథ్

## – విజయవాడ ఉత్సవ్ గురించి వివరించిన ఎంపీ కేశినేని శివనాథ్



**ఢిల్లీ :( లక్ష్యం న్యూస్ ప్రతినిధి. )** ఢిల్లీ ఎయిర్ పోర్ట్ లో ఎంపీ కేశినేని శివనాథ్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, యోగా గురువు రామ్ దేవ్ బాబా మంగళవారం యాదృచ్ఛికంగా ఒకరినొకరు కలుసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ సాంస్కృతిక వైభవం దేశమంతా చాటిచెప్పేలా నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్ గురించి రామ్ దేవ్ బాబా కు వివరించి విజయవాడ ఉత్సవ్ కు రావాల్సిందిగా ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. రామ్ దేవ్ బాబా సానుకూలంగా స్పందించటమే కాకుండా...విజయవాడ ఉత్సవ్ జరిగే ఆ 11 రోజుల్లో ఒక రోజు తప్పకుండా వస్తానన్నారు. యోగా గురువు రామ్ దేవ్ బాబా కి ఎంపీ కేశినేని శివనాథ్ సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో దసరా ఉత్సవాల సందర్భంగా విజయవాడ ఉత్సవ్ సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే దసరా మహోత్సవాలకు మరింత వన్నె తచ్చే విధంగా సంస్కృతి సంప్రదాయాలు, ఆధ్యాత్మికత కలిసి పర్యాటకులతో పాటు భక్తులు, ప్రజలను అలరించే విధంగా విజయవాడ ఉత్సవ్ వుంటుందని వివరించారు. ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ ఉత్సవ్ గురించి వివరించిన అంశాలను రామ్ దేవ్ బాబా చాలా ఆసక్తిగా ఆలకించారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
బుధవారం 10-9-2025

## రోడ్డు ప్రమాదాల నివారణకు యన్.జి.ఓ లు భాగస్వామ్యం కావాలి

# జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ శివరాం ప్రసాద్

**నరసరావుపేట సెప్టెంబర్ 09 (లక్ష్యం న్యూస్)::** పల్నాడు జిల్లా కేంద్రం లో రవాణా శాఖ పల్నాడు జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ కార్యాలయానికి విచ్చేసిన జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ శివరాం ప్రసాద్ ని మర్యాద పూర్వకం గా కలిసిన పల్నాడు జిల్లా రహదారి భద్రతా కమిటీ సభ్యులు ఆర్.కనక దుర్గ పద్మజ, ఈ సందర్భంగా రోడ్డు భద్రత పోస్టర్ల ను ఆవిష్కరించిన జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు యన్.జి.ఓ సంస్థలు భాగస్వామ్యం కావాలి అని, ముఖ్యముగా




ద్విచక్ర వాహనాలను నడిపేవారు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలి అని దేశవ్యాప్తంగా జరిగిన రోడ్డు ప్రమాదాల గణాంకాల్లో హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని అనేక రోడ్డు భద్రతా సూచనలు విస్తృతంగా ప్రచారం చేయడానికి యన్.జీ.ఓ లు భాగస్వామ్యం కావాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి సంజీవ్ కుమార్, మోటారు వాహనాల తనిఖీ అధికారి శివనాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మేరీ సౌరీలు ను

# సన్మానించిన ఉపాధ్యాయ బృందం..




**యడ్లపాడు సెప్టెంబర్ 9 (లక్ష్యం న్యూస్)** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన లింగారావుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు మేరీ సౌరీలు ను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.పాఠశాలలో విద్యార్థుల క్రీడా నైపుణ్యాలను పెంచడములోను,సాంస్కృతిక కార్యక్రమాల శిక్షణలోను,విద్యార్థుల క్రమశిక్షణ విషయము లోను ఆమె చేసిన కృషిని వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి.రామిరెడ్డి,ఎంపిటిసి సభ్యులు తోకల వీరరాఘవయ్య,ఎస్ఎంసి కోఆప్షన్ సభ్యులు నంబూరు శివరామకృష్ణ,మురుకుట్ల శ్రీధర్ కుమార్,గ్రామ పెద్దలు తోకల సత్యనారాయణ, ఉపాధ్యాయులు డి.రామాంజనేయులు,ప్రభాకర శర్మ,సి.రవీంద్రనాథరెడ్డి, వి.శ్రీనివాసరావు, డి.సుధాకరరావు, ఎం.కిరణ్ కుమార్, టి.విజయ శామ్యూల్,యస్.వరప్రసాద్ రెడ్డి,సలాం తదితరులు పాల్గొన్నారు

# మైనర్ బాలిక పై జరిగిన లైంగిక దాడిలో దోషులకు శిక్ష పడాల్సిందే.

## - రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ.



**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 9:** విశాఖపట్నంలో ఈనెల 7వ తేదీన సీతమ్మధార శివారు కొండపైన 11 సంవత్సరముల మైనర్ బాలిక పై జరిగిన లైంగిక దాడి అత్యంత దురదృష్టకరమని, దోషులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి రాయపాటి శైలజ అన్నారు. మంగళవారం ఉదయం కింగ్ జార్జ్ ఆసుపత్రి ( కేజిహెచ్) ఆవరణలోని వన్ స్టాప్ సెంటర్ లో చికిత్స పొందుతున్న మైనర్ బాలికను పరామర్శించి, బాలిక తల్లిదండ్రులతో మాట్లాడి దోషులను కఠినంగా శిక్షించడంతోపాటు ప్రభుత్వపరంగా బాలికను ప్రత్యేక స్కూల్లో చదివించడంతోపాటు, అన్ని విధాల ఆదుకోవడం జరుగుతుందని భరోసా కల్పించారు. అనంతరం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి రాయపాటి శైలజ మీడియాతో మాట్లాడుతూ, మైనర్ బాలికపై లైంగిక దాడులకు పాల్పడిన ఇద్దరూ మైనర్ బాలురేనని అన్నారు. బాలిక ఇంటికి రెండు ఇళ్ళ అవతల ఉన్న కుటుంబంలోని బాలురు ఈ లైంగిక దాడికి పాల్పడినట్లు తెలిపారు. ప్రభుత్వం అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, ఇటువంటి సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. అత్యాచారానికి గురైన మైనర్ బాలికకు గ్రహణం మొర్రి ఉందని ఆ అమ్మాయి ఇతర బాలికలతో పోల్చుకుంటే అమాయకంగా ఉంటుందని తెలిపారు. ప్రతిరోజు స్కూలుకి తీసుకుని వెళ్లి మరల స్కూల్ నుంచి వచ్చేటప్పటికి తల్లి పలు జాగ్రత్తలు తీసుకుంటుందని, ఆదివారం సెలవు దినం కావడంతో తల్లిదండ్రులు పనికి వెళ్లడం వలన ఇటువంటి దురదృష్టకర సంఘటన జరిగిందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వడం వల్ల కొందరు పిల్లలు మంచి కంటే చెడుకే ఎక్కువగా ఉపయోగించడం వల్ల ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. పిల్లల యొక్క నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని తల్లిదండ్రులను కోరారు.



## ముఖ్యమంత్రి చేతులు మీదగా దసరా పండుగ మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**ఇంద్రకీలాద్రి, లక్ష్యం న్యూస్ 09సెప్టెంబర్ 2025** శ్రీ కనక దుర్గమ్మ వారి దసరా ఉత్సవ ఆహ్వానపత్రికను ఈరోజు ఉదయం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు.ఈనెల 22 నుండి అక్టోబర్ 02 వరకు జరిగే శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వానపత్రిక ఆవిష్కరణ నిమిత్తం దేవదాయ శాఖ కమీషనర్ శ్రీ కె. రామచంద్ర మోహన్, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి. కె. శీనానాయక్, ఆలయ వేద పండితులు, అర్చకులు ముఖ్యమంత్రి కార్యాలయం అనుమతి తీసుకొని చేరుకున్నారు.ముఖ్యమంత్రి వారికి వేద పండితులు వేద ఆశీర్వచనం అందించి, అమ్మవారి తీర్థ,ప్రసాదములు అందజేశారు.అనంతరం ముఖ్యమంత్రి చేతులమీదుగాఆహ్వానపత్రికను ఆవిష్కరణ చేయించారు. దేవాలయం అభివృద్ధి పనుల గురించి ముఖ్యమంత్రికి దేవదాయ కమిషనర్ రామచంద్ర మోహన్, ఈవో శీనా నాయక్ వివరించారు.మూలా నక్షత్రం రోజున రాష్ట్రప్రభుత్వం నుండి పట్టు వస్త్రాలు సమర్పించే ఆనవాయితీగురించి వివరించి, ముఖ్యమంత్రి గారికి ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో స్థానాచార్య వి.శివ ప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకులు ఎల్.దుర్గాప్రసాద్, ఆలయ అర్చకులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు హెచ్ఐవి/ఎయిడ్స్, మాదకద్రవ్యాల పైఅవగాహనకార్యక్రమం




**యడ్లపాడు సెప్టెంబర్ 9 (లక్ష్యం న్యూస్):** మండల కేంద్రమైన యడ్లపాడు లోని సెయింట్ ఆన్స్ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళ జూనియర్ కాలేజి లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ ఆదేశాలు మేరకు, పల్నాడు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ (దిశ ) పర్యవేక్షణలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ప్రాజక్ట్ ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెయిన్ 2025 లో భాగంగా చిలకలూరిపేట సి హెచ్ సి ఐసీటీసి కౌన్సల్లర్ యం హనుమంతరావు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి అని హెచ్ఐవి ఎయిడ్స్ అంటే ఏమిటి, ఎన్ని విధాలుగా వ్యాపిస్తుంది, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అపోహాలు గురించి, మాదక ద్రవ్యాలు గురించి అవగాహన కలుగజేశారు. కరపత్రాలు మరియు పోస్టర్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ నిర్మల మేరీ కళాశాల అధ్యాపకులు ఆమని, భవ్య అమూల్య , జబ్బర్ మరియు క్లస్టర్ లింక్ వర్కర్స్ షేక్ నాగులబి మెర్సీ ఫ్లారెన్స్ పాల్గొని నిర్వహించారు

## కాకాని నీ లో

## ఎమ్ ఐ ట్యాంక్ చేపల చెరువు వేలంపాట




**నరసరావుపేట రూరల్ సెప్టెంబర్ 09 (లక్ష్యం న్యూస్)::** నరసరావుపేట మండలంలోని కాకాని గ్రామంలో ఎమ్ ఐ ట్యాంక్ చేపల చెరువు వేలంపాట గ్రామ సచివాలయం ప్రాంగణంలో నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఆర్డిఓ మధులత ఆధ్వర్యంలో చేపట్టగా, తాసిల్దార్, ఎంపీడీవో, ఇతర అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఆర్డిఓ మధులత మాట్లాడుతూ గ్రామం నుంచి ఇద్దరు వ్యక్తులు వేలంపాటలో పాల్గొన్నారని పేర్కొన్నారు. వీరిలో చుండి కొండలరావు, ముండ్లమూరి కోటీశ్వరావు పోటీ పడగా, గవర్నమెంట్ పాటను ?5,33,500 గా నిర్ణయించారు చివరికి ముండ్లమూరి కోటీశ్వరావు 10,10,000 (పది లక్షల పదివేలు) మొత్తానికి 12వ పాటను గెలుచుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం పారదర్శకంగా, సజావుగా సాగిందని అధికారులు వెల్లడించారు.

## మాచర్ల 31 వార్డులలో గ్యాంగ్ వర్క్



**మాచర్ల : సెప్టెంబర్ 09 మంగళవారం ( లక్ష్యం న్యూస్ )** మాచర్ల శాసనసభ్యులు మాన్యశ్రీ జూల కంటి బ్రహ్మారెడ్డి గారి ఆదేశాల ప్రకారం మాచర్ల పట్టణంలో 31 వార్డులలో గ్యాంగ్ వర్క్ కాలువలు పూడిక తీయడం జరుగుతున్నది, మాచర్ల మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్ మరియు మున్సిపల్ కమిషనర్ వేణుబాబు ఆధ్వర్యంలో టౌన్ మొత్తం జల్లెడబట్టి కాలువలు పూడిక తీయడం జరుగుతున్నది ఈ రోజు 17వ వార్డు మరియు 16వ వార్డు గ్యాంగ్ వర్క్ జరుగుచున్నది ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ డ మాజీ చైర్మన్ పోలూరి నరసింహారావు మున్సిపల్ కమిషనర్ డి వేణుబాబు ఈ కార్యక్రమంలో పాల్గొని దగ్గరుండి పర్యవేక్షించారూ



నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని నందిగామ పట్టణ రైతుపేట కుమారస్వామి ఎస్టేట్స్ నందు శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో గోత్ర నామాలతో అర్చన చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన వీరమహిళలు కొట్టె వెంకటనర్సమ్మ , చలమల సౌందర్య ,గూడపాటి పార్వతి ,కొట్టె కోటేశ్వరమ్మ,జనసేన నాయకులు కొమ్మవరపు స్వామి ,పెర్నా వెంకట్రావు పాల్గొన్నారు.



నందిగామ పట్టణం : నందిగామ పురపాలక సంఘ కార్యాలయం నందు మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కేకు కోసి, అనంతరం పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు . ఈ కార్యక్రమంలో కూటమి నేతలు కమిషనర్ జి లోవరాజు , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫణి శ్రీనివాస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గోళ్ళముడి గ్రామ సొసైటీ లో కొరత లేకుండా అందుబాటు లో రైతులకు సకాలం లో ఎరువులు

### - గోళ్ళముడి గ్రామ సొసైటీ ఛైర్మన్ గాడిపర్తి శ్రీనివాసరావు



**యన్టీఆర్ జిల్ల నందిగామ లక్ష్యం న్యూస్**

యన్టీఆర్ జిల్ల నందిగామ మండలం గోళ్ళముడి గ్రామం లో సొసైటీ వద్ద యూరియ, డీఏపీ. ఎరువులను రైతులకు పంపిణీ చేసిన సొసైటీ ఛైర్మన్ గాడిపర్తి శ్రీనివాసరావు .యన్టీఆర్ జిల్ల సొసైటీ రిజిస్టర్ కిరణ్ కుమార్ సోమవారం రోజున గోళ్ళముడి గ్రామ సొసైటీ లోని ఎరువులను రైతులకు పంపిణీ చేస్తున్న తీరును , రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ గాడిపర్తి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ ఎరువులు అవసరమైన గోళ్ళముడి గ్రామానికి చెందిన రైతులు సొసైటీ వద్దకు వచ్చి తమకు కావలసిన ఎరువులను తీసుకొని వెళ్ల వచ్చని తెలియజేశారు. రాజకీయాలకు తావు లేకుండా రైతులందరికీ ఎరువులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు ఎరువులు సకాలంలో అందే దానికి సహకరించిన జగ్గయ్యపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం వారికి సొసైటీ ఛైర్మన్ గాడిపర్తి శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలియజేశారు.

## వ్యక్తిగతంగా హెచ్ఐవి స్థితి నీ అంచనా వేసుకొనే

# క్యూర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణ



**నరసరావుపేట సెప్టెంబర్ 09 (లక్ష్యం న్యూస్)::** జిల్లా లోని స్కూల్స్ మరియు కళాశాల లో మరియు గ్రామాలలో హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రూపొందించిన కి వ్యక్తిగతంగా హెచ్ఐవి అంచనా వేసుకొనే క్యూర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.రవి ముఖ్య అతిథిగా పాల్గొనారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. బి.రవి మాట్లాడుతూ జిల్లా లో రెండు నెలల పాటు (ఆగస్టు 12 తేదీన నుంచి అక్టోబర్ 12 వ తేదీ వరకు) ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి క్యాంపెయిన్ (హెచ్ఐవి/ఎయిడ్స్ మరియు డ్రగ్ డి అడిక్షన్) కార్యక్రమం జరుగుతుందని , ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కొరకు రూపొందించిన హెచ్ఐవి రిస్క్ ఇన్ మినిట్స్ క్యూర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణ చేస్తున్నామని, ఈ క్యూర్ కోడ్ స్టిక్కర్ స్కాన్ చేయగానే హెచ్ఐవి/ఎయిడ్స్ కు సంబంధించిన 14 ప్రశ్నలు వస్తాయని, ఆ ప్రశ్నల ద్వారా ప్రతి ఒక్కరు హెచ్ఐవి పరీక్ష ఎంతవరకు అవసరమో తెలుసుకోవచ్చని తద్వారా వ్యక్తిగత హెచ్ఐవి యొక్క రిస్క్ ని అంచనా తెలుసుకోనీ పరీక్ష చేయించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ క్యూర్ కోడ్ స్టిక్కర్ జిల్లాలోని స్కూల్స్ మరియు జూనియర్,డిగ్రీ కళాశాలలో వద్ద అంటించడం జరుగుతుందని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా లె ప్ర సి ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ మురళి కృష్ణ , జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది పి పి టి సి టి కౌన్సిలర్ జ్యోతి, అమరావతి ఐ సి టి సి కౌన్సిలర్ సురేష్ బాబు మరియు టార్గెటెడ్ ఎన్జీవోస్ ప్రాజెక్ట్ మేనేజర్లు మరియు లింక్ వర్కర్ స్కీమ్ జోనల్ సూపర్ వైజర్ విశ్వేశ్వర రావు పాల్గొన్నారు.

# సమాచార శాఖ ఏడీ.. దున్న రమేష్ కు డీడీగా పదోన్నతి

**ప్రిన్సిపల్ సెక్రటరీ(పొలిటికల్) ముకేశ్ కుమార్ మీనా మంగళవారం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు**



**విశాఖపట్టణం, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 09 :**

సమాచార పౌర సంబంధాల శాఖ, విశాఖపట్టణంలోని ఎస్.ఐ.సి. (స్టేట్ ఇన్ఫర్మేషన్ సెంటర్) ఏడీగా పని చేస్తున్న దున్న రమేష్ కు డీడీగా పదోన్నతి లభించింది. ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ(పొలిటికల్) ముకేశ్ కుమార్ మీనా మంగళవారం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. విజయనగరం ఏడీగా పని చేసిన రమేష్ జూన్ మాసంలో జరిగిన సాధారణ బదిలీల్లో విశాఖలోని ఎస్.ఐ.సి.కి వచ్చి, సుమారు మూడు నెలల పాటు సేవలందించారు. తాజాగా జరిగిన డీపీసీలో రాష్ట్ర వ్యాప్తంగా ఆరుగురు ఏడీలు పదోన్నతి పొందగా అందులో జోన్ -1 నుంచి పి. వెంకటరాజు గౌడ్, ఎల్. రమేశ్ లతో పాటు దున్న రమేష్ ఉన్నారు. డి. రమేష్ విజయవాడలోని డైరెక్టరేట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈయనకు పదోన్నతి రావటంపై సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది, అతని సన్నిహితులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## యూరియా పై ప్రతిపక్ష వై ఎస్ ఆర్ సి పి

# అనవసర రాద్ధాంతం చేస్తోంది.

**జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు**



**మంగళగిరి సెప్టెంబర్ 09 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి )**

యూరియా సమస్య ఉందంటూ వైఎస్ఆర్సిపి నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే సూపర్ సిక్స్ హామీలలో 90% అమలు చేసిందని తెలిపారు. మిగిలిన హామీలను కూడా అమలు చేసేందుకు సమాయత్తం అవుతోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ ల మంత్రి నారా లోకేష్ లు ఎన్నో మంచి కార్యక్రమాలను చేపట్టారని పేర్కొన్నారు. 25 లక్షల రూపాయల ఆరోగ్య బీమా పాలసీ అద్భుతమైనదని ప్రశంసించారు. వీటన్నింటిని ఓర్చుకోలేని ప్రతిపక్ష వైఎస్ఆర్సిపి ఏం చేయాలో అర్థం కాక, అబద్దాలను ప్రచారం చేస్తోందని వీటన్నింటినీ రైతులు, ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. యూరియా రైతులకు సక్రమంగా అందుతుందని ఇది గ్రహించి వైఎస్ఆర్సిపి నేతలు తప్పుడు ప్రచారం చేయటం మానుకోవాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.


# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు



**నరసరావుపేట సెప్టెంబర్ 09 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడులో "అన్నదాత పోరు"రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్న నేపథ్యం లో అక్రమంగా జరుగుతున్న యూరియా బ్లాక్ మార్కెట్పై పల్నాడు జిల్లా నరసరావుపేట లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "అన్నదాత పోరు" కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి విడదల రజిని ,మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,బొల్లా బ్రహ్మనాయుడు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరసరావుపేట లో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్డిఓ మధు లత కి వినతిపత్రం సమర్పించారు.రైతులకు సమయానికి ఎరువులు అందించాలి బ్లాక్ మార్కెట్ ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలి యూరియా పంపిణీలో అవినీతిని అరికట్టాలి అంటూ వినతిపత్రంలో పేర్కొన్నారు.

# వైసిపి పోరుబాట ఒక డ్రామా - యాగంటి



మాట్లాడుతున్న యాగంటి మల్లికార్జునరావు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

వైసిపి పార్టీ చేసే అన్నదాత -పోరుబాట ఒక డ్రామా అని, రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క రైతు సోదరుడు నమ్మడని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ యూరియా సమస్య దేశమంతా ఉందని కానీ ఏపీపై ఆ ప్రభావం పడకుండా సీఎం నారా చంద్రబాబు నాయుడు చూస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని మెప్పించి ఈ రోజు కూడా 50 వేల టన్నులు యూరియాను రాష్ట్రానికి కేటాయింపజేశారన్నారు. వైసిపి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మి భయపడాల్సిన పనిలేదని రైతులకు సరిపడా యూరియా, డిఏపి కట్టలు ఉన్నాయని, రైతు సోదరులందరూ దగ్గరలో ఉన్న రైతు భరోసా కేంద్రాలలో, సొసైటీ ఆఫీసులలో, డిసిఎంఎస్ కేంద్రాల నుండి మందు కట్టలు తెచ్చుకోవాలని సూచించారు. సమావేశంలో శ్యామరాజుపురం గ్రామ సర్పంచ్ తాటి రామారావు, గోలి వెంకటేశ్వర్లు, రమేష్, తిక్క కొండలు, దుర్భాగులు ప్రసాద్ , కృష్ణ,రఫీ పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన వారం



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలు చెల్లించుటలో ప్రభుత్వ సాచివేత వైఖరిని నిరశిస్తూ నిరసనవారం ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేయాలని ఎపిటిఎఫ్ మాచర్ల జోన్ నాయకులు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఏపిటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వి.రవికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయులకు రివర్స్ పిఆర్సి ఇచ్చి మోసం చేసినట్లే కూటమి ప్రభుత్వం కూడా అధికారం చేపట్టి 15 నెలలు గడుస్తున్నా బకాయిల చెల్లింపులో జాప్యం చేస్తూ గత ప్రభుత్వం బాటే నడుస్తుందని ఆరోపించారు. సిపిఎస్ పై ప్రభుత్వం మౌనం వీడాలన్నారు. పెండిరగ్లో ఉన్న నాలుగు డీఏ(కరువుభత్యం)లు ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పాలన్నారు. 2003 డిఎస్సీ వారికి వెంటనే పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్ల సరెండర్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏపిటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈనెల 11వతేదీ నుండి 17 తేది వరకు జరిగే నిరసన కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. 11న నల్ల బ్యాడ్జిస్ తో విధులకు హాజరు, 12న మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శన, 13న ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు, 14న ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పించుట, 15న తాలూకా కేంద్రాల్లో నిరసన ప్రదర్శన, 16న జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శన, 17న మెయిల్స్, వాట్సాప్ ద్వారా సందేశాలు పంపాలని కోరారు. ఈకార్యక్రమంలో పి. రాములనాయక్, సాని శ్రీనివాసరావు, బి.ఆనంద్, కె.కృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు బి. ఆంజేయులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని రైతాంగాన్ని యూరియా

# కొరత తీవ్రంగా పట్టి పీడిస్తున్నాది

**- భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి:: మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)**






**భీమిలి లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 9::**

భీమునిపట్నం కూటమి ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తే సహించమనీ, రైతులకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందనీ భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారుకూటమి పాలన నిర్లక్ష్యంతో రాష్ట్రంలోని రైతాంగాన్ని యూరియా కొరత తీవ్రంగా పట్టి పీడిస్తున్న కారణంగా, అన్నదాతలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపులో భాగంగా భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.కె.రాజు,మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్ కుమార్ రైతులతో కలిసి ఆర్డీవో కార్యాలయం ఏ.ఓ కి రైతు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) మాట్లాడుతూ బస్తా యూరియా కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి సర్వత్రా కనిపిస్తోందని,మరోవైపు కూటమి నేతల కనుసన్నల్లోనే పెద్ద ఎత్తున బ్లాక్ మార్కెట్ లో 300 అధికంగా చెల్లిస్తే తప్ప యూరియా లభించడం లేదని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ పరిస్థితిని అడ్డం పెట్టుకుని పురుగుమందులు కొనుగోలు చేస్తేనే ఎరువులు విక్రయిస్తామంటూ వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారని, కృత్రిమంగా సృష్టించిన యూరియా కొరతను అడ్డం పెట్టుకుని కూటమి పార్టీలకు చెందిన పెద్దలే యూరియాను నల్లబజార్కు తరలిస్తూ, కోట్లు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయని చిన్న శ్రీను పేర్కొన్నారు.ఒక్క యూరియా ద్వారానే దాదాపు 200 కోట్ల మేరకు అక్రమంగా రైతుల నుంచి కాజేసేందుకు కుట్ర జరుగుతోందని, యూరియా సమస్యతో రైతులు సతమతం అవుతుంటే సీఎం చంద్రబాబు రైతులను దారుణంగా అవమానిస్తూ బెదిరించడం మాత్రమే కాకుండా, అసలు సమస్యే లేదని చెప్పడం విడ్డూరంగా ఉందని, రైతు సమస్యలను కూడా రాజకీయం చేస్తున్న కూటమి సర్కార్పై రైతులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.కె.రాజు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగ డిమాండ్లపై దిగి వచ్చేలా అన్నదాత పోరును మరింత ఉదృతం చేస్తామని, యూరియా బ్లాక్ మార్కెట్ ని అరికట్టి ఎమ్మార్పీ ధరలకే రైతులందరికీ సక్రమంగా పంపిణీ చేయడంతో పాటుగా, ఇన్పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించాలని టమాట, ఉల్లి, చీనీ, బొప్పాయితో పాటు రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధర చెల్లించాలని, వైయస్ఆర్సీపీ హయాంలో మాదిరిగా ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, వార్డ్ అధ్యక్షులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాదిపదికన గెడ్డల్లో వ్యర్ధాలను తొలగించండి

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 9::**

నగరంలో వర్షాలు పడుతున్నందున గెడ్డల్లో, కాలువలలో వ్యర్థాలు పేరుకుపోయి అడ్డంకులు ఏర్పడుతున్నందున యుద్ధ ప్రాదిపదికన వ్యర్ధాలను తొలగించి తరలించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జీవీఎంసీ 3వ జోన్ 16వ వార్డులలోని ఇసుకతోట వద్ద కృష్ణ మందిరం నకు ఆనుకుని ఉన్న ప్రధాన గెడ్డను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వర్షాలు అధికంగా కురుస్తున్నందున గెడ్డలలో వ్యర్థాలు పేరుకుపోయి అడ్డంకులు ఏర్పడుతున్నాయని వెంటనే నియంత్రణా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇసుకతోట వద్ద కృష్ణ మందిరం నకు ఆనుకొని ఉన్న ప్రధాన గెడ్డలో అధికంగా వ్యర్థాలు పేరుకుపోయి ప్రధాన రోడ్డు అంతర్భాగంలో అడ్డంకులు ఏర్పడినందున వాటిని గమనించి జెట్ మిషన్ తో, జెసిబిలతో యుద్ధ ప్రాతిపదికన వ్యర్థాలను తొలగింపజేశారు. గెడ్డల్లో వ్యర్థాలు పేరుకుపోయి అడ్డంకులు ఏర్పడకుండా స్టీల్ మెస్సును వారం రోజుల్లో ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ పల్లమరాజుకు కమిషనర్ ఆదేశించారు.అలాగే నగరంలో ఎన్ని గెడ్డలు ఉన్నాయని ఆరా తీస్తూ, అవసరమైన ప్రతి చోట గెడ్లకు అడ్డంగా స్టీల్ మెస్ లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి నివేదించాలని జోనల్ కమిషనర్ కె .శివప్రసాద్ ను ఆదేశించారు. నిత్యం ప్రధాన రోడ్లలో స్లీపింగ్ మిషన్ తో రోడ్లను శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కు కమిషనర్ ఆదేశించారు.సమీపంలో రోడ్డు ప్రక్కన ఉన్న వ్యాపార తోపుడు బండి కింద వ్యర్థాలు అధికంగా ఉన్నందున వార్డు శానిటరీ కార్యదర్శిని పరిశుభ్రతా చర్యలు ఎందుకు చేపట్టలేదని ఆరా తీస్తూ, ఆ వ్యాపారస్తులకు జరిమానా విధించమని కార్యదర్శి కి ఆదేశించారు. అలాగే ఆమె పరిధిలో ఎన్ని వాహనాలు, ఎంతమంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని వారి యొక్క హాజరు మొదలైన వివరాలను చూపించాలని ఆదేశించగా ఆమె తగిన వివరాలు చూపించనందున ఆమెకు షోకాజ్ నోటీసును జారీ చేయాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం అపోలో ఫార్మసీ సమీపంలో గ్రీన్ బెల్ట్ లో వ్యర్థాలు ఎక్కువగా పేరుకుపోయి ఉన్నందున హార్టికల్చర్ ఆఫీసర్ వాసుకి ని ఆరా తీస్తూ నిత్యం గ్రీన్ బెల్ట్ లు సెంటర్ మీడియన్ లు పరిశుభ్రంగా పచ్చదనంతో నిండి ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ పర్యటనలో కార్యనిర్వాహక ఇంజనీరు మురళీకృష్ణ, గంగాధర్, సుధాకర్, ఏ ఎం ఓ హెచ్ బి.ప్రసాద్ రావు, హార్టికల్చర్ ఆఫీసర్ వాసుకి, సహాయక ఇంజనీరు రహీం తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా పోలీసు శాఖకు నూతన జాగిలం రియో్నా

**- నూతన జాగిలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్**

**- మంగళగిరి పోలీసు హెడ్క్వార్టర్స్ నుండి చేరిన జాగిలం ఉ ట్రాకింగ్, పేలుడు పదార్థాలు గుర్తించడంలో శిక్షణ**





**అనకాపల్లి, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 09:**

అనకాపల్లి జిల్లా పోలీసు శాఖలో కేసుల ఛేదన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు కొత్త జాగిలం నిరియో్నా చేరిందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ తెలిపారు.

బెల్జియం మలనాయిస్ జాతికి చెందిన ఈ ఆడ జాగిలం, విజయవాడ మంగళగిరి హెడ్క్వార్టర్స్ 6వ బెటాలియన్లో 10 నెలలపాటు ట్రాకింగ్ మరియు పేలుడు పదార్థాలు గుర్తించడం వంటి ప్రత్యేక శిక్షణ పొందింది.జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన రియోను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ స్వయంగా పరిశీలించి, డాగ్ స్క్వాడ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కేసుల ఛేదనలో కీలక పాత్ర పోషించే జాగిలాల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. డాగ్ స్క్వాడ్ మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించేందుకు రియో తోడ్పడుతుందని ఎస్పీ తెలిపారు.ఆర్మ్డ్ రిజర్వ్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా డాగ్ స్క్వాడ్ కు ఈ జాగిలంతో మొత్తం 08 కి చేరింది.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ బి.రామకృష్ణ, డాగ్ స్క్వాడ్ ఇన్చార్జ్ ఆదినారాయణ, డాగ్ హ్యాండ్లర్లు ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ రాజీవ్ రాయ్ , చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## గ్రామ సరిహద్దుల స్థిరీకరణ పనులను ..



**నందిగామ, సెప్టెంబర్ 9:**

ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి ఇలక్కియా నందిగామ మండలంలోని పెదవరం మరియు చందర్లపాడు మండలం కొనయపాలెం గ్రామాల్లో గ్రామ సరిహద్దుల స్థిరీకరణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, రిసర్వే పనుల్లో ఎటువంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.పెద్దవరం సచివాలయం చెరువుకొమ్మపాలెం గ్రామంలో జరుగుతున్న స్వామిత్వ సర్వే పనులను పరిశీలించి, ఈ పనులను సమయానికి పూర్తి చేసి, సంబంధిత కుటుంబాలకు సమాచారం అందజేయాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె. బాలకృష్ణ, డియోఎస్ వెంకటస్వామి, నందిగామ తహసీల్దార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బూత్ స్థాయిలో కమిటీలు నిర్మాణం పూర్తి చేయాలి

- వార్డు లో ప్రతిఒక్కరినీ సమన్వయం చేసుకొని పార్టీని బలోపేతం చేయాలి
- వై.యస్.ఆర్.సి.పి జిల్లా అధ్యక్షులు కె.కె రాజు



**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 9::**

విశాఖ జిల్లా వైసీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు లి ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధి 14 ,24,25 వార్డులకు సంబంధించిన లుకార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు, ఆయా వార్డులకు సంబంధించిన ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈసమావేశంలో శ్రీ కె.కె రాజు మాట్లాడుతూ మీ వార్డు లో ఉన్న కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,సీనియర్ నాయకులు సమన్వయంతో కలిసి త్వరితగతిన వార్డు స్థాయి కమిటి నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు.ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రజలు తరుపున పోరాటం చేసినపుడే నిజమైన నాయకుడిగా ప్రజలు గుర్తిస్తారు అని 2024 ఎన్నికల ముందు టీడీపీ, బిజెపి, జనసేన ఒక కూటమిగా ఏర్పడి అనేక మోసపూరిత హామీలు ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసగిస్తున్న తీరును ఎండగడుతూ వార్డు స్థాయి లో ప్రతి ఇంటికి వెళ్ళి c బాబు షూరిటీ మోసం గ్యారంటీ c కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.మనం అధికారం కోల్పోయిన వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మన నాయకుడు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధి విషయంలో అద్భుతమైన పాలన అందించారు కాబట్టే ఈ రోజు మనం అందరం ప్రజల్లో తలెత్తుకొని తిరగ గలిగే స్థాయి వచ్చిందని గుర్తు చేశారు. ఈ రాష్ట్రంలో వార్డు స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కూటమి నాయకులు ,కార్యకర్తలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం విఫలం చెంది ప్రజలకు సమాధానం చెప్పుకోలేని స్థితిలో ఉన్నారు కాబట్టే cబాబు షూరిటీ - మోసం గ్యారంటీ cకార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రతి ఇంటింటికి వెళ్లి తెలియజేయాలని అన్నారు.ఈసమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర రావు,స్టాండింగ్ కమిటీ మెంబర్ సాడి పద్మ రెడ్డి, కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజు గారు, మాజీ కార్పొరేటర్ లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉప ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను పరిశీలించిన

## కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల సెప్టెంబర్9( లక్ష్యం న్యూస్)**
ఏపీ రాష్ట్ర డిప్యూటీ సీఎం కె.పవన్ కళ్యాణ్ ఈనెల 11న బాపట్ల పర్యటనకు రానున్నారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చెప్పారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బాపట్ల మండలంలోని నగరవనంలో ప్రత్యేక కార్యక్రమం జరగనుందన్నారు. అంతరించి పోతున్న తాటి మొక్కలను సంరక్షించాలనే సదుదేశంతో నగరవనానికి వచ్చే మార్గంలో పవన్ కళ్యాణ్ తాటి మొక్కను నాటనున్నారు. అనంతరం నగరవనంలో అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరిస్తారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అటవీ సిబ్బందికి నివాళులు అర్పించనున్నారన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల



కుటుంబ సభ్యులతోనూ ఆయన సమావేశం కానున్నారు. పవన్ కళ్యాణ్ హెలికాప్టర్ ద్వారా బాపట్లకు రానున్నారని చెప్పారు. పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను ఎస్పీ తుషార్ డూడి పర్యవేక్షిస్తారన్నారు. ఆయన వెంట జిల్లా



కలెక్టర్ జె.వెంకట మురళి, ఎస్పీ తుషార్ డూడి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, జనసేన నాయకులు విన్నకోట సురేష్, జిల్లా సంయుక్త కలెక్టర్ డి ఆర్ ఓ జి గంగాధర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# విశాఖ నగర అభివృద్ధిపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ

**– రూ.553 కోట్లతో జీవీఎంసీ జోన్ 2 లో భూగర్భ డ్రైనేజ్ కి ఐఎఫ్ సీ తో ఒప్పందం శుభపరిణామం**
**– దేశంలోనే తొలిసారి ఐఎఫ్ సీ రుణం పొందిన తొలి కార్పోరేషన్ గా జీవీఎంసీ చరిత్రకెక్కింది**
**– విశాఖను క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మరింత అభివృద్ధి చేస్తాం**
**– విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి**



**విశాఖపట్నం,లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 09:**
విశాఖ నగర అభివృద్ధిపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ.553 కోట్లతో జీవీఎంసీ జోన్ 2 లో భూగర్భ డ్రైనేజ్ కి ఐఎఫ్ సీ తో ఒప్పందం శుభపరిణామం. దీంతో దేశంలోనే తొలిసారి ఐఎఫ్ సీ రుణం పొందిన తొలి కార్పోరేషన్ గా జీవీఎంసీ చరిత్రకెక్కింది. ఈ ఒప్పందం ద్వారా దేశంలో నగరాల ఆర్థిక స్వయం ప్రతిపత్తికి సీఎం చంద్రబాబు నాయుడు నూతన ఒరవడి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్టుతో జీవీఎంసీ జోన్ 2 లో 100 శాతం అండర్గ్రౌండ్ డ్రైనేజ్, మోడల్ పంపింగ్, లిఫ్టింగ్ స్టేషన్లు, అత్యాధునిక శుద్ధి కేంద్రం, నీటి పునర్వినియోగం, రీసైక్లింగ్ తో విశాఖ ప్రజలకు ఎంతో ఉపయోగం. 30 ఏళ్ల జనాభా వృద్ధి అవసరాలను దృష్టిలో పెట్టుకొని దీనిని డిజైన్ జీవీఎంసీ అధికారులకు అభినంధనలు. విశాఖను క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# అసత్య ప్రచారాలతో వైసిపి కుటిల రాజకీయం - గోనుగుంట్ల కోటేశ్వరరావు

**నరసరావుపేట సెప్టెంబర్ 9 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎరువుల సరఫరా విషయంలో సమస్యను గుర్తించిన ప్రభుత్వం తొలి రోజు నుంచే పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్కు 6.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా, ఇప్పటివరకు 6.11 లక్షల0 మెట్రిక్ టన్నులు రైతులు వినియోగించుకున్నారని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి అదనంగా 1.04 లక్షల మెట్రిక్ టన్నులు రైతులు కొనుగోలు చేశారని, డి.ఏ.పీ మరియు ఇతర ఎరువుల వినియోగం కూడా 20% పెరిగిందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 80,503 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, త్వరలోనే 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి వస్తుందని అన్నారు. కేంద్రం సహకారంతో కాకినాడ, విశాఖ, న్యూ మంగళూరు, రాయగఢ పోర్టుల నుంచి కూడా ఎరువులు సరఫరా అవుతున్నాయని, రైతులకు 45 కేజీల యూరియా బస్తా కేవలం రూ.250కే అందుతోందని దీనిపై కేంద్రం రూ.1,900 సబ్సిడీ ఇస్తోందని అన్నారు. రైతుల పట్ల ప్రభుత్వ అంకితభావం, సమర్థ నీటి నిర్వహణతో అదనంగా 1.6 లక్షల ఎకరాల్లో సాగు జరిగిందని అన్నారు. రబీ సీజన్ కోసం 9.38 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సిద్ధం చేస్తున్నారని అన్నారు. కాఫీ, మామిడి, పగాకు, మిర్చి, కోకో వంటి పంటల సమస్యలపై వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం అందించాలని అన్నారు. పొగాకు రైతుల కోసం రూ.200 కోట్లు, మామిడి రైతుల కోసం రూ.260 కోట్లు, కోకో రైతుల కోసం రూ.20 కోట్లు విడుదల చేశారని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద తొలి విడతలోనే రూ.3,200 కోట్లు రైతులకు అందించారు. రూ.13,500 కోట్లతో ధాన్యం కొనుగోలు చేసి, 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. ప్రభుత్వం రైతులకు అండగా



నిలుస్తూ, అవసరమైన ఎరువులు సమయానికి అందిస్తోంది. కానీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రం వాస్తవాలను దాచిపెట్టి రైతులను మోసం చేస్తూ, రాజకీయ లాభం కోసం అబద్ధపు ప్రచారాలు చేస్తోంది. ఈ సమావేశంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, రాష్ట్రతెలుగు రైతు కార్యదర్శి గుర్రం పూర్ణచందర్రావు, టీడీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి మున్నాం షరీఫ్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో యూరియా కుంభకోణం రూ. 300 కోట్లు

### రైతులను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం :

### వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి

## పిన్నెల్లి హౌస్ అరెస్ట్

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
రైతులకు అందించాల్సిన ఎరువులను ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చి, బ్లాక్ మార్కెట్ ద్వారా కూటమి ప్రభుత్వం రూ. 250 కోట్ల నుండి రూ.300 కోట్ల రూపాయల వరకు కుంభకోణానికి పాల్పడి రైతులను దగా చేసిందని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దుయ్యబట్టారు. మంగళవారం మాచర్లలోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్క్ ఫెడ్ కు కేటాయించాల్సిన 50 శాతంలో కోత విధించి ప్రైవేట్ దుకాణాలకు కేటాయించారని తెలిపారు. రూ 270/- ఉన్న యూరియా బస్తాను రూ



మాట్లాడుతన్న వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి

450/- నుండి రూ 600/- ప్రైవేట్ దుకాణాలలో అమ్ముతూ రైతుల ముక్కుపిండి అదనంగా రూ 300/- గుంజుతున్నారని, ఆ డబ్బులు అవి ఎవరి జేబులకు వెళుతున్నాయో అందరికి తెలుసన్నారు. వైసిపి ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి ద్వారా రూ. 7802 కోట్ల రూపాయలు ఖర్చు చేసి రైతులకు అండగా నిలిస్తే, కూటమి ప్రభుత్వం దానికి మంగళం పాడిందన్నారు. రైతులకు చేదోడుగా నిలిచే ఆర్బీకే వ్యవస్థను నాశనం చేశారని, ఉచిత పంట భీమాకు పాతర వేశారని మండిపడ్డారు. పంట సీజన్ అయిపోయాక నష్టపోయిన పంటకు ఇచ్చే ఇన్పుట్ సబ్సీడీ, తరువాత వేసే పంటకు ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్ ను ధ్వంసం చేశారన్నారు. రైతులకు సున్నా వడ్డీ పథకాన్ని, రైతు భరోసాను ఎత్తివేసి అన్నదాత సుఖీభ పేరుతో ఏటా రూ. 20వేలు ఇస్తాము అని హామీ ఇచ్చి, రెండు సంవత్సరాలకు కలిపి ఇవ్వాల్సిన రూ. 40వేలుకు బదులు రైతుల ఖాతాలో కేవలం రూ. 5వేలే వేసి దగాచేశారన్నారు. చంద్రబాబుకు ఓటువేస్తే భవిష్యత్తుకు గ్యారెంటీ అని నమ్మబలికి గెలిచాక ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఇద్దరూ ఎరువుల కొరత లేదని బుకాయిస్తూ రైతులకు యూరియా బస్తాలు కూడా అందించకుండా మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. అంతకు ముందు తెల్లవారుజామున పోలీసులు పిన్నెల్లిని హౌస్ అరెస్ట్ చేశారు. దాంతో అన్నదాత పోరు కార్యాక్రమానికి పిన్నెల్లి హాజరు కాలేకపోయారు.

### రైతు ద్రోహి జగన్

# రైతు బాంధవుడు చంద్రన్న

### బిటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక

### ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 9:**

రైతుల పట్ల జగన్ ముఠా చూపిన వైఖరి అసలు రైతు శ్రేయస్సు కోసం కాదని, కేవలం మొసలి కన్నీరు కారుస్తూ మోసం చేసిన పాలన అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. దేశంలోనే కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచిన వాస్తవం, జగన్ పాలన రైతులపై ఎలాంటి ద్రోహం జరిగిందో స్పష్టంగా చెబుతోందని ఆయన అన్నారు.పల్లా మాట్లాడుతూ "జగన్ దృష్టి ఎప్పుడూ రైతుపై కాదు, మాఫియాలపై. ఇసుక మాఫియా, మద్యం మాఫియాలకు అండగా నిలిచి రైతు సమస్యలను విస్మరించాడు. వేలాది ప్రాణాలు తీసిన విషపూరిత మద్యం కుంభకోణం నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి ధర్నాల పేరుతో కొత్త నాటకాలాడుతున్నారు. కానీ రైతులు జగన్ దగా ఎప్పటికీ మర్చిపోరు" అని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రాధాన్యాన్ని వివరించిన ఆయన "ఈ ఖరీఫ్ సీజన్లోనే ఏకంగా 7 లక్షల టన్నుల యూరియా సరఫరా చేశాం. ఇది జగన్ పాలనలో కంటే లక్ష టన్నులు ఎక్కువ. రైతు భరోసా పేరుతో జగన్ ఇచ్చింది కేవలం ?7,500 మాత్రమే. కానీ చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ ద్వారా ?14,000 అందించారు. ఎవరు రైతు బాంధవుడు? ఎవరు రైతు ద్రోహి? సమాధానం రైతులే చెబుతున్నారు" అని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లలోనూ కూటమి రికార్డు సృష్టించిందని ఆయన తెలిపారు. "జగన్ పాలనలో కేవలం 42 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి, ?1,674 కోట్లు బకాయిలు పెట్టారు. కానీ కూటమి ప్రభుత్వం కేవలం మూడు నెలల్లోనే 68 లక్షల టన్నులు కొనుగోలు చేసి, 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో ?18 వేల కోట్లు జమ చేసింది. ఇదే రైతు పట్ల నిజమైన నిబద్ధత" అని పల్లా స్పష్టం చేశారు.ఇన్పుట్ సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్, పావలా వడ్డీ రుణాలు అన్నీ జగన్ పాలనలో రైతులకు ద్రోహంగా మారాయని పల్లా ఆరోపించారు. "చంద్రన్న 90% సబ్సిడీ ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్ను రద్దు చేసి, పావలా వడ్డీ రుణాలను నిలిపివేసి రైతులపై భారం మోపింది జగన్ ప్రభుత్వం. ఇరిగేషన్ ప్రాజెక్టులపై 2014 – 19 మధ్య



చంద్రన్న రూ.71 వేల కోట్లు ఖర్చు చేస్తే, జగన్ కేవలం రూ.30 వేల కోట్లు మాత్రమే పెట్టాడు. కొత్త ప్రాజెక్టు ఏదీ ప్రారంభించలేదు" అని విమర్శించారు. "అన్నమయ్య ప్రాజెక్టు విషాదానికి, ఇసుక మాఫియాకు 43 మంది ప్రాణాలు బలైపోయారు. రైతు కోసం కాకుండా మాఫియాకు అండగా నిలిచిన ప్రభుత్వం జగన్దే. రైతు పట్ల నిబద్ధతతో వ్యవహరించిన నాయకుడు ఒక్కరే..చంద్రబాబు నాయుడు " అని రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# నేడు జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

## జిల్లా పరిషత్ సీఈవో పి.నారాయణమూర్తి

**విశాఖపట్టణం, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 9:-**
జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ అధ్యక్షతన ఈనెల 10న ( బుధవారం) ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం వరకు జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో పి.నారాయణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీ ఛైర్ పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన ఆమె ఛాంబర్ సమీపంలోని వి.సి.హాలులో మరియు జడ్పీ సమావేశ మందిరంలో 1 నుంచి 7 వరకు గల స్థాయీ సంఘ సమావేశాలు వేర్వేరుగా ఉదయం 10.00 నుంచి 12.00 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. 2, 5వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 10.00 గంటలకు, 3, 4వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 11.00 గంటలకు, 1, 6, 7వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 12.00 గంటలకు జరుగుతాయని వివరించారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపీపీలు, సంబంధించిన ప్రగతి నివేదికలతో అధికారులు సమావేశాలకు హాజరుకావాలని ప్రకటన ద్వారా కోరారు.

## అడిగొప్పలలో యూరియా వాడకంపై రైతులకు

# అవగాహన సదస్సు

**దుర్గి సెప్టెంబర్ 09(లక్ష్యం న్యూస్)**
దుర్గి మండలం లోని అడిగోప్పుల గ్రామం నందు రైతులకు యూరియా పై అవగాహనఈకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు దుర్గి మండలం వ్యయసాయ అధికారి అమీర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో సరిపడ కావాల్సిన యూరియా వున్నదని రైతులు ఎవరు కూడా కంగారు పడవద్దు అని తెలియజేసారు.ఒక బ్యాగ్ యూరియా తయారు చేయుట కు 2250 రూపాయలు ఖర్చు అవుతుందని ఇందులో 2000 రూపాయలు



సబ్సిడీ ని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని ప్రతి ఏటా లక్ష ముప్పై వేల కోట్ల రూపాయల సబ్సిడీ ని కేంద్ర ఎరువుల పై ఖర్చు పెడుతుందని తెలిపారు. కావున రైతులందరు కూడా అవసరమైన మేరకు ఎరువులను పంటల పై ఉపయోగించుకోవలెనని సూచించారు. యూరియా అధికంగా వాడటం వల్ల మొక్కల పెరుగుడం వలన మొక్కలకు చీడ పీడలు ఆశిస్తున్నాయని వీటి నివారణకు పురుగు మందులు పిచికారీ చేయడం వలన పురుగు మందుల అవశేషాలు అధికంగా ఉండటంతో అంతరాష్ట్రీయ మార్కెట్ లో పెస్టిసైడ్ ఇండెక్స్ లో ఉండటం వలన రిజెక్ట్ అవుతున్నాయని తెలిపారు. వివిధ ఆహారాల్లో కూడా పురుగు మందుల అవశేషాలు ఎక్కువగా వుంటున్నాయని కావున రైతు సోదరులు అందరు కూడా యూరియా ను తక్కువగా వినియోగించాలని కోరారు. యూరియా మరియు డిఏపి లలో వాడే ఫిల్లర్ మెటీరియల్ ఇసుక, డోలోమీట్ మరియు ఇతర పదార్థాలు నేల యొక్క సహజహాత్వం పాడు చేస్తున్నాయి కావున లిక్విడ్ ఫర్టిలైజర్ వాడమని తెలియజేసారు. అలాగే రైతులందరు కూడా వరి లొ 2/3 డోసులలో నానో యూరియా పిచికారీ చేయమని తెలియజేసారు. రైతులందరు కూడా యూరియా ని తగ్గించి నానో యూరియా ను పిచికారీ చేయమని తెలియజేసారు. ఈ కార్యక్రమం నందు దుర్గి ఎంపీడీవో, దుర్గి ఎమ్యేవో, అడిగోప్పుల రైతు సేవా కేంద్రం ఇంచార్జిలు, అడిగోప్పుల గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించిన

## కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల సెప్టెంబర్9( లక్ష్యం న్యూస్)**
సూర్యలంక బీచ్ లో ఈనెల 26, 27, 28 తేదీలలో జరగనున్న బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫెస్టివల్ను వేడుకగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బీచ్ వద్ద జంగిల్ క్లియరెన్స్ పనులను తక్షణమే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. సముద్ర తీరం ఇసుకలో రాళ్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. బాపట్ల నుంచి సూర్యలంక బీచ్కు వచ్చే రహదారికి ఇరువైపులా ఉన్న చిల్లకంప చెట్లను తొలగించాలన్నారు. యంత్రాలతో వేగంగా జంగిల్ క్లియరెన్స్ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా సంయుక్త కలెక్టర్ డి ఆర్ ఓ జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, అధికారులు తదితరులు ఉన్నారు.

## దుర్గిలో రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల

# సంక్షేమ సేవ సంఘం ఆవిర్భావ సంబరాలు


**దుర్గి సెప్టెంబర్ 09(లక్ష్యం న్యూస్)**
పల్నాడు జిల్లా దుర్గి పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపము నందు.పెనుగొండలో గత నెల 31 తారీఖున రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల ఆత్మీయ కలయిక సందర్భంగాఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ఆవిర్భావ సందర్భంగా స్టేట్ కమిటీ కన్వీనర్ కలంకౌంటర్ రవి మరియు కో కన్వీనర్లు పిలుపుమేరకు దుర్గి పట్టణంలో ఘనంగా సంబరాల కార్యక్రమం




నిర్వహించడం జరిగినది. పల్నాడు జిల్లా లో కో కన్వీనర్ గా భవిరిశెట్టి రామారావు ఏనుకున్నందుకు దుర్గి ఆర్యవైశ్య జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గి ఆర్యవైశ్య జర్నలిస్టులు ఓబుల శెట్టి చెన్నకేశవరావు, మాడా శ్యామ్, బలుసు దత్తు, చీదెళ్ల సురేష్, వెచ్చ సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

### విధి వంచించడం అంటే ఇదే

# రక్షించబోయి ప్రాణం పోగొట్టుకున్న వైనం





**బాపట్ల సెప్టెంబర్9 (లక్ష్యం న్యూస్)**
బాపట్ల సూర్యలంక సముద్రతీరంలో మంగళవారం విషాద సంఘటన చోటుచేసుకుంది. హైదరాబాదు నుండి తీరంలో స్నానాలు ఆచరించడానికి వచ్చిన ముగ్గురు వ్యక్తులు అలల ఉదృతతకు తట్టుకోలేక సముద్రంలోనికి వెళుతున్న క్రమంలో ప్రక్కనే స్నానాలు ఆచరిస్తున్న నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థి సాయి ఆ ముగ్గురిని రక్షించబోయి చావును కొనితెచ్చుకోవడం బాధాకరం. డ్రోన్ కెమెరాలతో గమనించిన పోలీసులు గజ ఈత గాళ్ళ సహాయంతో ముగ్గురిని రక్షించగా క్రింది భాగంలో ఉన్న సాయి కనిపించకపోవడంతో గాలింపు చర్యలు చేపట్టారు. కొద్దిసేపటికి మృత్యువాత పడి సాయి బయటికి రావడంతో తోటి స్నేహితుడు, తీరంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సాయి వివరాలను సేకరించుగా విజయవాడ పట్టణానికి చెందిన సాయి నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీ నందు మొదటి సంవత్సరం బీటెక్ విద్యను అభ్యసిస్తున్నట్లు సమాచారం. గజ ఈతగాల్ల సహాయంతో రక్షించబడిన హైదరాబాద్ వాసులు హుటాహుటినా కారులో వెళ్లిపోవడంపై సర్వత్ర విమర్శలు గుప్పెస్తున్నాయి. పోలీసులు సీసీటీవీ కెమెరాల ఆధారంగా హైదరాబాద్ వాసులను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. తీరంలో స్థానాలు ఆచరించేవారు పటిష్ట భద్రతను పాటిస్తూ పోలీసులు, గజ ఈతగాళ్లు సూచించిన స్థాయిలో మాత్రమే స్నానాలు ఆచరించాలని పోలీసులు కోరుచున్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సమస్యల వెల్లువ..

**చిలకలూరిపేట సెప్టెంబర్ 9 (లక్ష్యంన్యూస్)**
పురపాలక సంఘం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాడివేడిగాజరిగింది. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన కేవలం మూడు అంశాల ఎజెండాతో అత్యవసర సమావేశం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో నిర్వహించారు. ఈ సమావేశంలో 30వ వార్డు కౌన్సిలర్ షేక్ ఖాజా భాను మాట్లాడుతూ తన పరిధిలోని సమస్యలను ప్రస్తావించారు. మా వార్డులోని 50వ మరియు 57వ బ్లాకులలో రెండు కుళాయిల కనెక్షన్లను సరి చేయమని తాను మున్సిపల్ అధికారులను వందల సార్లు కోరానని తెలిపారు. ఈ సమస్యపై చైర్మన్‌కు కూడా వందల సార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు ప్రతి కనెక్షన్‌కు రూ.2 వేలు కట్టమంటున్నారని, అంత డబ్బు తమ వార్డు ప్రజలు ఎక్కడి నుంచి తీసుకురావాలని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన డి ఈ ఆన్‌లైన్‌లో జరిపే సర్వేలో బకాయిలు ఉన్నట్లు చూపిస్తుందని,పాత బకాయిలు ఉంటే వాటిని చెల్లించాల్సిందేనని అన్నారు. దీనికి కౌన్సిలర్ బదులిస్తూ, బకాయిలు కాదని, తాము మొదట కుళాయిల కనెక్షన్లను సరి చేయమని వందల సార్లు అడిగామని తెలిపారు. ఇప్పుడు కొత్త కనెక్షన్‌లకు రూ.10 వేలు కట్టమంటున్నారని, అది ఎందుకు కట్టాలని ప్రశ్నించారు. మామూలుగా కుళాయి కనెక్షన్‌కు రూ.10 వేలు ఉండదని,కొత్తగా వేసుకునే వారికే ఈ ధర వర్తిస్తుందని, తాము ముందుగానే అడిగినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపించారు. నిబంధనల ప్రకారం రూ.10 వేలు లేదా రూ.20 వేలు చెల్లించాల్సిందేనని, ఆన్‌లైన్‌లో కూడా అదే నమోదు అవుతుందని స్పష్టం చేశారు. కానీ కౌన్సిలర్,తమ కుళాయిలను క్రమబద్ధీకరించమని (రెగ్యులరైజ్) వందల సార్లు అడిగినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని పునరుద్ఘాటించారు.

**నీటి సమస్యపై కౌన్సిలర్ పాములపాటి శివకుమారి ఆందోళన.**
కౌన్సిల్ సమావేశంలో 37వ వార్డు కౌన్సిలర్ పాములపాటి శివకుమారి మాట్లాడుతూ పట్టణంలోని నీటి సరఫరా సమస్యలపై తన ఆందోళనను వ్యక్తపరిచారు. పట్టణానికి నీటిని సరఫరా చేసే 1500 ఎంఎం పైప్‌లైన్ లీకేజీల వల్ల నీరు ఎక్కువగా వృథా అవుతుందని,ఇది భూగర్భ జలాలపైనా ప్రభావం చూపుతుందని ఆమె తెలిపారు. ఈ సమస్యను గతంలో డీఈ, కమిషనర్‌లకు కూడా తెలియజేశానని, అయితే ఇది ఖర్చుతో కూడుకున్న పని కావడంతో పరిష్కారం లభించలేదని ఆమె అన్నారు. లీకేజీల వల్ల రోడ్ల మధ్యలో కూడా నీరు బయటకు వస్తోందని,దీనివల్ల వేసవిలో నీటి కొరత ఏర్పడుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో తాను స్వయంగా వెళ్లి చూసి,ఫోటోలు కూడా తీశానని,ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను కోరారు. దీనికి సమాధానంగా డి.ఈ మాట్లాడుతూ ఆ పైప్‌లైన్ పంపింగ్ లైన్ అని,లీకేజీలు ఉంటే వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. రోడ్డును సిమెంట్ రోడ్డుగా మార్చి పనులు చేస్తున్నామని, ఏవైనా లీకేజీలు ఉంటే వెంటనే గుర్తించి సరిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**సమావేశంలో సన్మానాలపై మాటల యుద్ధం..**
మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి సన్మానాలపై ప్రశ్నించగా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని స్పందించగా వారి మధ్య మాటల యుద్ధం జరిగింది.

**సన్మానాలపై కౌన్సిలర్ ప్రశ్న**
సమావేశంలో మాట్లాడిన కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, "సన్మానాలు మనకు అవసరమా?" అని ప్రశ్నించారు. ఈ డబ్బులు పెట్టి అభివృద్ధి పనులు చేయొచ్చు కదా అని అభిప్రాయపడ్డారు. ఉదాహరణకు, రూ. 50 వేల విలువైన రెండు విద్యుత్ మోటార్లను కొనుగోలు చేయడం మంచిదని సూచించారు. కౌన్సిలర్ పార్వతి 30,000, ఇంకో 50,000, అలాంటివి ఐదూ కొనిపించినా మంచిది" అంటూ తమ డిమాండ్‌ను వినిపించారు. సన్మానాలు చివరిలో చేయవచ్చని, మొదట అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

**చైర్మన్ షేక్ రఫాని స్పందన...**



కౌన్సిలర్ వ్యాఖ్యలకు స్పందించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, "కౌన్సిల్‌కు కీర్తి ప్రతిష్టలు, మంచి విధానం కావాలి" అని అన్నారు. కోవిడ్ సమయంలో డాక్టర్లు చేసిన సేవలను గుర్తు చేస్తూ,వారికి సన్మానం చేయడం తప్పా అని ప్రశ్నించారు.

**తీర్మానంపై భిన్నాభిప్రాయాలు**
మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఈ తీర్మానాన్ని ఆమోదించడం లేదు అని స్పష్టం చేశారు. అయితే, కౌన్సిలర్ మౌలాలి, ఈ తీర్మానం అక్కర్లేదు, మనకింత మాటలు అక్కర్లేదు అని అన్నారు. చివరికి, చైర్మన్ ఈ విషయంపై, నేను వ్యక్తిగతంగా చేసుకుంటాను అని చెప్పి చర్చకు ముగింపు పలికారు. ఈ సమావేశంలో మూడు తీర్మానాలు ప్రవేశపెట్టగా రెండు తీర్మానాలు ఆమోదించి ఒక తీర్మానాన్ని తిరస్కరించారు. చైర్మన్ కౌన్సిలర్ మాటల యుద్ధంతో సమావేశం ముగిసింది.

# విద్య రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్










**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,**
**సెప్టెంబర్ 09 (లక్ష్యం న్యూస్)**
రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం సకల సదుపాయాలు కల్పిస్తూ, నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలం కాజీపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యార్థుల హాజరు పట్టిక, మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, విద్య రంగా అభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో సకల సదుపాయాలు కల్పించి, నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, దీంతో బిల్లుల చెల్లింపులు సులభతరం అవుతాయని తెలిపారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంగన్వాడి పరిధిలో గర్భిణులు, బాలింతలు, పిల్లల సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని సకాలంలో లబ్ధిదారులకు అందించాలని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, లోపం ఉన్న పిల్లలను గుర్తించి, సాధారణ స్థితికి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, వంటశాల, వంట సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. 6వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి, అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి, విద్య అందించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించి, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్మిస్తున్న ఇంటర్మీడియట్ అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి, త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేసి, ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం వైద్య సేవలను వేగంగా, మరింత మెరుగ్గా అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్,డాక్టర్ అయిలే.రమేష్ బాబు సత్కారాం

**తాడికొండ,సెప్టెంబర్09(లక్ష్యం న్యూస్)**
మండల కేంద్రమైన తాడికొండకు చెందిన తాడికొండ భవాని పీఠ పోషకులు డాక్టర్ అయిలే.రమేష్ బాబు అనంతపూర్ నుండి రాజమండ్రి మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్ గా పదోన్నతి పొంది రాజమండ్రి మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తాడికొండ భవాని పీఠంకు విచ్చేసిన సందర్భంగా గురూజీ దంపతులు ప్రొఫెసర్,డాక్టర్ అయిలే.రమేష్ బాబుని సత్కరించి మెమెంటో బహుకరించారు. తమకు జరిగిన సత్కారానికి డాక్టర్ రమేష్ బాబు సంతోషం వ్యక్తం చేస్తూ ఆధ్యాత్మికతలో ఎంతోమందిని ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్న గురూజీ దంపతులు ఆదర్శనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో భవాని పీఠ పోషకులు,శరవణ కన్స్ట్రక్షన్స్ అధినేత గూడూరి రాము,భవాని పీఠ కార్యదర్శి శ్రీమతి శర్వాణి,భవాని పీఠ సభ్యురాలు శ్రీమతి నాగమణి,భవాని పీఠ వ్యవస్థాపకులు గురూజీ దంపతుల మనవరాలు చిరంజీవి ధాత్రి నాగ యోగ్నిక,విజయవాడకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త నాగ వెంకట శ్రీనివాస్,బందర్ కు చెందిన శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ బాబు గురూజీ దంపతుల ఆశీర్వచనం పొందారు. అనంతరం స్వీట్స్ పంపిణీ జరిగింది. పత్రిక వ్యాసాల రచన పట్ల,సాహిత్యం పట్ల పట్టు ఆసక్తి,అభిలాషనియత ఉన్న డాక్టర్ రమేష్ బాబు అందించిన వ్యాసం వాగ్దేవి వారపత్రికలో ప్రచురించి డాక్టర్ రమేష్ కు బహుకరించడం జరిగింది.




# చినముషీడివాడ తన క్యాంప్ కార్యాలయం ఎంఎంఏ నేషనల్ ఛాంపియన్స్ విజేతలకు సన్మానించిన



## 95వ వర్డ్ కార్పొరేటర్ ముమ్మన దేముడు

**పెందుర్తి లక్ష్యం ప్రతినిధి**
**సెప్టెంబర్ 09::**
సెప్టెంబర్ నెల 1,2వ తేదీల్లో హైదరాబాద్ లో జరిగిన లిఎంఎంఏ నేషనల్ చాంపియన్స్ షిప్ మెడలిస్ట్ కాంపిటేషన్లో విశాఖపట్నం సుజాతనగర్ ఎఫ్ సి అకాడమీ నుంచి విజేతలుగా నిలిచిన గొర్లి మోహన్ గోల్డ్ మెడలిస్ట్,కొడమంచిలి దిలీప్ సిల్వర్ మెడలిస్ట్,గంగు కుమారస్వామి బ్రాంజ్ మెడలిస్ట్, కుంచాల వెంకట కార్తిక్ బ్రాంజ్ మెడలిస్ట్,లకు లిపెందుర్తి బిజెపి నాయకులు,జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు చినముషీడివాడ తన క్యాంప్ కార్యాలయం నందు మెడల్ సాధించిన వారికి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు,కార్యక్రమంలో లిబిజెపి 95,97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్,సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన వెంకట సంతోష్,సెక్రటరీ కొత్తపల్లి అప్పలరాజు,తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ గ్రామర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09 (లక్ష్యం న్యూస్)**
జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బ్రిలియంట్ గ్రామర్ ఉన్నత పాఠశాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని, సీజ్ చేసి, గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ , జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పూరెళ్ల నితీష్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యార్థి జన సమితి జాతీయ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓ సిసి రాకేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బచ్చలి ప్రవీణ్ కుమార్, పూరెళ్ల నితీష్ లు మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ గ్రామర్ ఉన్నత పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జీఓ ఎంఎస్ నెంబర్ 1 ప్రకారం కనీస సౌకర్యాలు లేకుండా, ఫైర్, మైదానం, గ్రిల్స్ వివిధ ఏ ఇతర ఎలాంటి అనుమతులు, సదుపాయాలు లేకుండా మెయిన్ రోడ్డుకు ఒక భవనంలో క్రింద షాపుల పైన పాఠశాలను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అదే పాఠశాలలోనే విద్యార్థులకు టై, బెల్ట్, బుక్స్, యూనిఫామ్ వివిధ స్టేషనరీ సామాన్లు అమ్ముతూ, పాఠశాలను సూపర్ మార్కెట్ లాగా తయారుచేసి, విద్యను వ్యాపారం చేస్తూ, అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తూ, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. విద్యార్థులకు ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ పై తక్షణమే విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకొని, సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలని కోరారు.

# ప్రతీ నియోజకవర్గంలో అరకు కాఫీ షాప్, ఉత్పత్తులు

**బ్రాండ్ ఇమేజ్ ను ప్రపంచ వ్యాప్తం చేసేందుకు ప్రణాళికాయుత చర్యలు**

**జీసీసీ ఛైర్మన్, డైరెక్టర్లు, ఎండీతో జరిగిన సమీక్షలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

**బెర్రీ బోరర్ పురుగుపై ఆందోళన అవసరం లేదని, రైతులకు అండగా ఉంటాం మంత్రి ::గుమ్మడి సంధ్యారాణి**





**విశాఖపట్టణం, లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 09 :**
రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో అరకు కాఫీ షాప్ లు పెట్టాలని, ఉత్పత్తులను అందుబాటులో ఉంచాలని జీసీసీ అధికారులను రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానస పుత్రిక అయిన అరకు కాఫీ బ్రాండ్ ఇమేజ్ ను ప్రపంప వ్యాప్తం చేయటంలో ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే పార్లమెంటు, అసెంబ్లీల్లో పెట్టిన కేంద్రాలను కొనసాగించాలని, మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని చెప్పారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం ఆమె బీచ్ రోడ్లోని జీసీసీ కార్యాలయ సమావేశ మందిరంలో ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార, ఎండీ కల్పనా కుమారి, డైరెక్టర్లు నాగరాజు, కనకరాజు, నిబ్రహీం , అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అరకు కాఫీ ఉత్పత్తుల అమ్మకాలు, దుకాణాల నిర్వహణ, గిరిజన రైతుల సంక్షేమం, బెరి బొర పురుగు వ్యాప్తి తదితర అంశాలపై సమీక్షించారు. భవిష్యత్తు కార్యాచరణపై డైరెక్టర్లు, ఇతర అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అరకు కాఫీకి ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, దాన్ని కాపాడుకుంటూ మరింత విజయవంతంగా ముందుకు సాగాల్సి ఉందని, ప్రత్యేక కార్యాచరణతో లాభదాయక చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో దుకాణాలు ఏర్పాటు చేయాలని, గిరిజన ఉత్పత్తులను అందుబాటులో ఉంచాలని సూచించారు. అధికారులు గిరిజన రైతులతో మమేకం అవ్వాలని, వారి యోగ క్షేమాలు తెలుసుకోవాలని, కాఫీ సాగులో అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా హితవు పలికారు. జీసీసీ కార్యకలాపాలపై విస్తృత ప్రచారం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. సమీక్షలో భాగంగా పలు అంశాలపై చర్చించిన ఆమె జీసీసీలో సిబ్బంది తక్కువగా ఉన్నారని, కొత్త నియామకాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సచివాలయాల ద్వారా సర్దుబాటు చేసే సిబ్బందిని తాత్కాలికంగా వినియోగించుకోవాలని ఎండీకి సూచించారు. జీసీసీ ప్రాంగణంలో రూ.84 కోట్ల అంచనా వ్యయంతో 12 అంతస్తుల భవనం నిర్మించేందుకు ఉన్న అవకాశాలపై చర్చించారు. గతంలోనే ప్రపోజల్స్ రూపొందించామని, ప్రభుత్వ అనుమతి కోసం ఎదురు చూస్తున్నామని జీసీసీ అధికారులు చెప్పగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి మరొకసారి తీసుకెళ్తానని మంత్రి పేర్కొన్నారు. బెర్రీ బోరర్ పురుగుపై ఆందోళన అవసరం లేదు. చింతపల్లి ప్రాంతంలోని కాఫీ తోటల్లో దుష్ప్రభావాన్ని చూపుతున్న బెర్రీ బోరర్ పురుగు వ్యాప్తిపై ఆందోళన అవసరం లేదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. గిరిజన రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించాలని, క్షేత్రస్థాయి పర్యటన చేయాలని, రైతులతో మమేకం అవ్వాలని, వారిలో ధైర్యం నింపాలని సూచించారు. చిన్నపాటి పురుగు కాఫీ తోటలపై ప్రభావం చూపటం విచారకరమని, నివారణకు అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాప్స్ (చిన్నపాటి ద్రావణంతో కూడిన డబ్బాలు) పెట్టి బెర్రీ బోరర్ పురుగును పట్టుకోవాలని, వేడి నీటి సాయంతో చంపేసి, భూమిలో పాతివేయాలని సూచించారు. వారి నుంచి సంబంధిత కాఫీ గింజలను జీసీసీ ధరకు కొనుగోలు చేయాలని చెప్పారు. ఇదే అంశంపై సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె ఇప్పటి వరకు చింతపల్లి ప్రాంతంలో ఓ 80 ఎకరాల్లో బెర్రీ బోరర్ పురుగు ప్రభావం ఉందని, వెంటనే గుర్తించి చర్యలు చేపట్టామని వివరించారు. గిరిజనులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని, ఇప్పటికే మన్యం ప్రాంతాల కోసం కేటాయించిన రూ.7,500 కోట్లలో రూ.1300 కోట్లను రోడ్లు వేయటం కోసం ఉపయోగించామని విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. డోలీ మోతలు లేకుండా చేయాలని సంకల్పించినట్లు పేర్కొన్నారు. జ్వరాలపై ప్రత్యేక దృష్టి సారించామని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అరకు కాఫీని ప్రపంచ వ్యాప్తం చేసుందుకు గాను ఇప్పటికే 18 సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జీసీసీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలు, బెర్రీ బోరర్ వ్యాప్తిచెందకుండా చేపడుతున్న చర్యలను వివరించారు.

# గర్భిణీస్త్రీలుపోషకాహార విలువలు కలిగిన

## ఆహారం తీసుకోవాలి



**తెనాలి సెప్టెంబర్09(లక్ష్యంన్యూస్)**
స్థానిక గంగానమ్మపేట పట్టణ ఆరోగ్య కేంద్రం నందు ప్రతి నెల 9వ తేదీన ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేసి, పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థములను తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన చిన్నారులకు జన్మనివ్వవచ్చుని వైద్యాధికారిణిడాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి తెలిపారు. రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ శాతం తక్కువ ఉన్న గర్భిణీలకు రక్తహీనతను నివారించుటకు తీసుకొనవలసిన ఆహార పదార్థములను గూర్చి వివరించారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పు జరిగే విధంగా అందరూ మానసికంగా నిర్దేశించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఝాన్సీ , గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# చిత్ర పరిశ్రమలో
# ఎవరి స్వార్థం వారిదే

## – కిష్కింధపురి హీరో
## బెల్లంకొండ సాయిశ్రీనివాస్

ఇండస్ట్రీలో మన అనుకునే వాళ్లు ఉండరని ఎవరి స్వార్థం వారిదని హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ అన్నారు. శ్రీనివాస్ ప్రధానపాత్రలో తెరకెక్కిన చిత్రం 'కిష్కింధపురి' ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఇండస్ట్రీలో స్నేహితులు లేరని తెలిపారు. నేను ఓపెన్‌గా ఉంటాను. మనసులో ఏదో పెట్టుకొని ఇలా మాట్లాడితే, ఆటిట్యూడ్ చూపిస్తే అభిమానులు పెరుగుతారేమోనని ఎప్పుడూ లెక్కలు వేసుకొని మాట్లాడలేదు. 'భైరవం' కంటే ముందు చాలా తక్కువగా మాట్లాడేవాడిని. ఈ మధ్య ఎక్కువగా మాట్లాడుతున్నాను. ఇండస్ట్రీకి వచ్చినప్పటి నుంచి ఒకేలా ఉన్నాను. మనసులో ఏదైనా ఉంటే నిద్రరాదు.. ఏవేవో ఆలోచనలు వస్తుంటాయి. అందుకే ఓపెన్‌గా ఉంటా. నేను ఎవరి విషయంలోనైనా బాధపడితే వాళ్లకు మొహం మీదే చెప్పేస్తానని ఒప్పుకున్నారు. ఇండస్ట్రీలో ఎవరి స్వార్థం వాళ్లకు ఉంటుంది. మన అనే వాళ్లు ఎవరూ ఉండరు. ఇదొక సముద్రం లాంటిది. లోతు ఎంత అనేది దీనిలో దిగిన వాళ్లకు మాత్రమే తెలుస్తుంది. ఇండస్ట్రీలో కూడా ఫ్రెండ్స్ ఉండి ఉండొచ్చు.. కానీ, బయట ఉన్నంత స్వచ్ఛంగా ఇక్కడ ఉండరు. మనతో బాగుంటారు.. మనం పక్కకి వెళ్లగానే మన గురించి మరోలా మాట్లాడతారు. నేనెప్పుడూ ఎవరి గురించి తప్పుగా మాట్లాడను. చిన్నప్పటి నుంచి అంతే. గాసిప్స్ కూడా విననని అన్నారు. ప్రేక్షకులు థియేటర్‌కి రావడం లేదనేది చాలా మంది చెబుతున్న మాట. కానీ, మంచి సినిమా అయితే కచ్చితంగా వస్తారని నేనెప్పుడూ నమ్ముతా. ఓ మంచి కథతోనే మా 'కిష్కింధపురి' తెరకెక్కింది. ఆద్యంతం ఈ చిత్రం థ్రిల్‌ని పంచుతుంది. దర్శకుడు కౌశిక్ పెగల్లపాటి అద్భుతమైన కథని రాసుకుని



తెరపైకి తీసుకొచ్చారు. థియేటర్లో ఫోన్ చూసుకునే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా ఈ సినిమా థ్రిల్‌ని పంచుతుంది. సంగీతం, విజువల్ ఎఫెక్ట్స్ ఈ సినిమాకి చాలా ముఖ్యం అన్నారు బెల్లంకొండ సాయిశ్రీనివాస్.

# కమల్,రజనీల
# మల్టీస్టారర్ మూవీ

## కమల్ హాసన్
## ఆసక్తికర వివరాలు

కోట్ల మంది సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తోన్న మల్టీస్టారర్ అధికారికమైంది. ఇండస్ట్రీలో అగ్ర కథానాయకుల్లో ముందు వరుసలో ఉండే కమల్‌హాసన్, రజనీకాంత్‌లు ఇప్పుడు 46 ఏళ్ల తర్వాత కలిసి స్క్రీన్‌పై కనిపించనున్నారు. వీరిద్దరి కాంబోలో మల్టీస్టారర్ రానుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమాను కమల్‌హాసన్ అధికారికంగా ప్రకటించారు. దీంతో వీరి అభిమానులు సంబరపడుతున్నారు.ఇటీవల జరిగిన సైమా అవార్డుల వేడుకలో కమల్‌హాసన్ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. 'మీరు, రజనీకాంత్ కాంబినేషన్‌లో ఓ సినిమాను ఆశించవచ్చా' అని వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు. ప్రేక్షకులు మా కాంబినేషన్‌ను ఇష్టపడితే మంచిదే కదా.. వారు సంతోషంగా ఉంటే మాకూ ఆనందమే. మేమిద్దరం కలిసి నటించాలని ఎన్నోఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాం. కానీ, ఇన్ని రోజులు అది కుదర్లేదు. త్వరలోనే మీ ముందుకు కలిసి రానున్నాం. అది మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తుందని స్పష్టంచేశారు. దీంతో ఈ బిగ్ మల్టీస్టారర్ అధికారికమైంది. అయితే, ఈ ప్రాజెక్ట్ వివరాలు మాత్రం ఆయన పంచుకోలేదు. ఇక వీరిద్దరి మధ్య అభిప్రాయబేధాలు ఉన్నాయంటూ వస్తోన్న వార్తలపై కూడా కమల్ స్పందించారు. 'మా మధ్య ఎలాంటి భేదాలు లేవు. ఇవన్నీ మీరు



సృష్టించుకున్నవే. మేం ఎప్పుడూ ఒకరికి ఒకరం పోటీ– అనుకోలేదు. మేమిద్దరం కలిసి నటించేందుకు అవకాశం కోసం ఎదురుచూశాం. ఒకరి సినిమాలు మరొకరం నిర్మించాలని కూడా ప్రయత్నం చేశాం అని కమల్ హాసన్ తెలిపారు.లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వీరిద్దరి మల్టీస్టారర్ రానున్నట్లు– కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. లోకేశ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఓ సినిమాని తెరకెక్కించనున్నారని, రజనీ - కమల్ ఇద్దరూ గ్యాంగ్‌స్టర్లుగానే సందడి చేయనున్నారని కోలీవుడ్‌లో చర్చ జరుగుతోంది. ఇదే నిజమైతే 46 ఏళ్ల తర్వాత రజనీ– కమల్ మళ్లీ కలిసి కెమెరా ముందుకువచ్చినట్టవుతుంది. ఈ ఇద్దరూ కలిసి 5 భాషల్లో 20కి పైగా సినిమాలు చేశారు. అయితే అదంతా 1970వ దశకంలోనే. ఆ తర్వాత ఈ ఇద్దరూ మళ్లీ తెరను పంచుకొనే అవకాశం రాలేదు. ఇన్నేళ్లకు లోకేశ్ రాసిన కథలో వీరు సందడి చేయనున్నట్లు– తెలుస్తోంది.

# ఆసియా కప్ భారత్- పాక్ మ్యాచ్ ?

ఆసియా కప్ 2025 నేడు ఆరంభం కాబోతోంది. 28వ తేదీన ఫైనల్. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్.. దీనికి వేదిక. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 సన్నాహాలకు అనుగుణంగా ఈ టోర్నమెంట్ అదే ఫార్మాట్‌లో జరుగుతుంది. ఈ ఎడిషన్‌లో ఎనిమిది జట్లు పాల్గొనబోతోన్నాయి. టైటిల్ కోసం భారత్, పాకిస్తాన్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, హాంకాంగ్, ఒమన్.. తలపడనున్నాయి. మొత్తం 19 మ్యాచ్‌లు జరుగుతాయి.

ఈ టోర్నమెంట్ లో భారత్, పాకిస్తాన్, యూఏఈ, ఒమన్ గ్రూప్– ఏలో ఉన్నాయి. శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, హాంగ్ కాంగ్ గ్రూప్ బీలో భాగం అయ్యాయి. ప్రతి గ్రూప్ నుండి మొదటి రెండు జట్లు సూపర్ ఫోర్స్ దశకు అర్హత సాధిస్తాయి.

గ్రూప్ దశ.. సెప్టెంబర్ 9: ఆఫ్ఘనిస్థాన్ %జం% హాంకాంగ్, షేక్ జాయెద్ స్టేడియం, అబుదాబి సెప్టెంబర్ 10: ఇండియా %జం% యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, దుబాయ్

సెప్టెంబర్ 11: బంగ్లాదేశ్ %జం% హాంకాంగ్, షేక్ జాయెద్ స్టేడియం, అబుదాబి సెప్టెంబర్ 12: పాకిస్థాన్ %జం% ఒమన్, దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, దుబాయ్

సెప్టెంబర్ 13: బంగ్లాదేశ్ %జం% శ్రీలంక, షేక్ జాయెద్ స్టేడియం, అబుదాబి సెప్టెంబర్ 14: ఇండియా %జం% పాకిస్థాన్, దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, దుబాయ్ సెప్టెంబర్ 15: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ %జం% ఒమన్, షేక్ జాయెద్ స్టేడియం, అబుదాబి సెప్టెంబర్ 15: శ్రీలంక %జం% హాంకాంగ్, దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, దుబాయ్ సెప్టెంబర్ 16: బంగ్లాదేశ్ %జం% ఆఫ్ఘనిస్థాన్, షేక్ జాయెద్ స్టేడియం, అబుదాబి సెప్టెంబర్ 17: పాకిస్థాన్ %జం% యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం,




దుబాయ్ సెప్టెంబర్ 18: శ్రీలంక %జం% ఆఫ్ఘనిస్థాన్, షేక్ జాయెద్ స్టేడియం, అబుదాబి సెప్టెంబర్ 19: ఇండియా %జం% ఒమన్, షేక్ జాయెద్ స్టేడియం, అబుదాబి సూపర్ ఫోర్ షెడ్యూల్ సెప్టెంబర్ 20: %దీ1 జం దీ%2, దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, దుబాయ్ సెప్టెంబర్ 21: %ూ1 జం ూ%2, దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, దుబాయ్ సెప్టెంబర్ 23: %ూ2 జం దీ%1, షేక్ జాయెద్ స్టేడియం, అబుదాబి సెప్టెంబర్ 24: %ూ1 జం దీ%2, దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, దుబాయ్ సెప్టెంబర్ 25: %ూ2 జం దీ%2, దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, దుబాయ్ సెప్టెంబర్ 26: %ూ1 జం దీ%1, దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, దుబాయ్ ఫైనల్.. సెప్టెంబర్ 28: ఫైనల్, దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, దుబాయ్ ఆసియా కప్ కు ఎంపికైన భారత జట్టులో– సూర్య కుమార్ యాదవ్ (కేప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కేప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్ దీప్ సింగ్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, రింకూ సింగ్ ఉన్నారు

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మాచర్ల, విద్యార్థులు ఎంపిక



**మాచర్ల : సెప్టెంబర్ 09 మంగళవారం**

**( లక్ష్యం న్యూస్ )**

అండర్ 14 సాఫ్ట్ బాల్ ఉమ్మడి గుంటూరు జిల్లా సెలక్షన్ రొంపిచర్ల జడ్పీ హైస్కూల్ ఆవరణంలో జరిగినాయి ఈ యొక్క పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి సుమారు 175 మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు ఈ యొక్క సెలక్షన్లకు రాష్ట్ర సాఫ్ట్ బాల్ ఆర్గనైజర్ సెక్రెటరీ పి నరసింహారెడ్డి మరియు గుంటూరు జిల్లా సాఫ్ట్ బాల్ సెక్రటరీ పి సామంత రెడ్డి మరియు గుంటూరు జిల్లా సాఫ్ట్ బాల్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగినాయి ఈ సెలక్షన్లలో మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఎంపికైనారు బాలుర విభాగంలో మత్తే భూపేంద్ర కుమార్, అందుగుల అగస్త్య ఆనంద్, యశ్వంత్ కుమార్, స్టాండ్ బాయ్ గా శ్రీహరి, ఎంపికయ్యారు అలాగే బాలికల విభాగంలో మత్తే విజయలక్ష్మి ఎంపికైనారు. వీరు అక్టోబర్ నెలలో విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొంటారు ఈ సందర్భంగా సాఫ్ట్ బాల్ పోటీలలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ తుమ్మ సుజాత స్కూల్ ఆవరణంలో ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా సిస్టర్ తుమ్మ సుజాత మాట్లాడుతూ మీరు రాష్ట్రస్థాయి పోటీలలో బాగా ఆడాలని అలాగే జాతీయస్థాయిలో కూడా ఎంపికవాలని ఆకాంక్షించారుఈ యొక్క కార్యక్రమంలో సిస్టర్ శ్వేత, సంతోష్ పిఈ టీ మత్తే కుమార్, వెంకటేష్, రత్న ప్రకాష్, వినేష్, చౌర రాజు, వరప్రసాద్, ప్రతాపు, నాగేశ్వరరావు, శ్రీను, మధురవాణి, అనూష, సబితా, మెర్సి, శ్రీదేవి, వర్షిని, మరియు విద్యార్థులందరూ పాల్గొన్నారు

## మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయటం అన్యాయం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**


మాట్లాడుతన్న బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి గుండాల సైదులు

మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి గుండాల సైదులు డిమాండ్ చేశారు. బహుజన సమాజ్ పార్టీ మాచర్ల నియోజకవర్గ శాఖ కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తూ క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం తో బహుజన విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారన్నరు. పది మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడానికి క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం దారుణం అన్నారు. చంద్రబాబునాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రైవేటీకరణ వైపే అడుగులు వేస్తుంటారని ఆరోపించారు. వైద్య విద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేసే విధానాన్ని ఆపేసి ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిచో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పట్టణ అధ్యక్షులు జానీ, మల్లికార్జునాచారి పాల్గొన్నారు

# ఓజి కోసం 117 మంది మ్యూజిషన్స్ కసరత్తు



పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఓజీ. సుజిత్ డైరెక్షన్‌లో పాన్ ఇండియా గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఓజీతో బాలీవుడ్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ టాలీవుడ్ డెబ్యూ ఇస్తున్నాడు. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. కాగా థమన్ అదిరిపోయే అప్‌డేట్ అందించి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. థమన్‌తోపాటు– 117 మంది మ్యుజిషియన్స్ ఓజీ కోసం లండన్‌లోని అబ్బే రోడ్ స్టూడియోలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ రికార్డింగ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని స్టూడియో ఫొటోను షేర్ చేస్తూ అందరితో పంచుకున్నాడు థమన్. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జెట్ స్పీడ్‌లో కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు విడుదల చేసిన రెండు పాటలను అభిమానులు ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. మరోవైపు థర్డ్ సింగిల్ గురించి ఎక్జయిటింగ్‌గా ఎదురు చూస్తున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన అప్‌డేట్ రానుంది. కాగా తొలిసారి తెలుగు ప్రేక్షకులను పలుకరిస్తుండటం. డీవీవీ ఎంటర్–టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా తెలుగుతోపాటు– పలు భారతీయ భాషల్లో విడుదల కానుంది. సెప్టెంబర్ 25న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా

# ఇన్ఫోసిస్ షేర్ బైబ్యాక్..!




ప్రముఖ టెక్ సంస్థ ఇన్ఫోసిస్ మరోసారి తన షేర్‌హోల్డర్లకు మంచి వార్త చెప్పింది. దీంతో సెప్టెంబర్ 9, 2025న, ఇన్ఫోసిస్ షేర్లు ఎన్‌ఎస్‌ఈలో ఉదయం 3.63 శాతం పెరిగి, ఒక్కో షేరు రూ.1,485కి చేరాయి . ఈ ఉత్సాహానికి కారణం? కంపెనీ బోర్డు సెప్టెంబర్ 11, 2025న జరిగే సమావేశంలో షేర్ బైబ్యాక్ ప్రతిపాదనను పరిశీలించనుందని సోమవారం సాయంత్రం స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో ప్రకటించడం. ఈ నిర్ణయం ఆమోదిస్తే, ఇది ఇన్ఫోసిస్ చేపట్టిన ఐదో షేర్ బైబ్యాక్ అవుతుందిషేర్ బైబ్యాక్ అంటే ?షేర్ బైబ్యాక్ అనేది ఒక కంపెనీ తన సొంత షేర్లను మార్కెట్ నుంచి తిరిగి కొనుగోలు చేసే ప్రక్రియ. దీనివల్ల మార్కెట్‌లో ఉన్న షేర్ల సంఖ్య తగ్గుతుంది. ఇది కంపెనీ షేర్ ధరను పెంచడంలో సహాయపడుతుంది. అంతేకాక, ఇది షేర్‌హోల్డర్లకు అదనపు డబ్బును తిరిగి ఇవ్వడానికి ఒక ఛాన్స్ అని చెప్పవచ్చు. సాధారణంగా, బైబ్యాక్ ధర మార్కెట్ ధర కంటే ఎక్కువగా ఉంటుంది, ఇది షేర్‌హోల్డర్లకు ఆకర్షణీయంగా మారుతుంది

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO